www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి జిల్లాలో
విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు
యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్,
యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల,
సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు
మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 135 | గురువారం | 13, మార్చి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## తెలంగాణ ఇమేజ్‌ను పెంచిన ఐటీ, పరిశ్రమల శాఖ

- రాష్ట్రానికి హైదరాబాద్ తలమానికం
- వేసవిలో విద్యుత్తు డిమాండ్‌కు అనుగుణంగా ప్రణాళికలు చేసుకోండి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ,మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




హైదరాబాద్ద,మార్చి12(వార్త వేదిక సూర్య): ఐటీ, పరిశ్రమల శాఖ సంవత్సర కాలంగా రకరకాల సమ్మిట్స్ నిర్వహించి భారీగా పెట్టుబడులు సాధించి తెలంగాణ రాష్ట్ర ఇమేజ్ ను పెంచిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ప్రజాభవన్లో ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్,

మిగతా 2లో..

## తొందరగా పిల్లలను కనండి

- పెళ్లయిన జంటకు ఉదయనిధి సూచన




చెన్నై,మార్చి12(వార్త వేదిక సూర్య): లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో తమిళనాడు గత కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తోన్న సంగతి తెలిసిందే. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే, రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని అక్కడి నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తమిళ నాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా ఉదయనిధి 72 మంది జంటలకు సామూహిక వివాహాలు జరిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ

మిగతా 2లో..

## త్రిభాషా సూత్రం ముమ్మాటికీ సమ్మతమే

- ఎన్ని భాషలు నేర్చుకుంటే అంత మంచిది: ఎంపి సుధామూర్తి స్పష్టీకరణ



న్యూఢిల్లీ,మార్చి12(వార్త వేదిక సూర్య): జాతీయ విద్యా విధానంలో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు–కేంద్ర ప్రభుత్వాల మధ్య తీవ్ర వివాదం కొనసాగుతున్న తరుణంలో రాజ్యసభ ఎంపి సుధామూర్తి ఎన్ఇపికి మద్దతు పలికారు. భాషలు నేర్చుకోవడంలో తప్పులేద న్నారు. ప్రస్తుత పార్లమెంట్ బడ్జెట్ సమావేశా ల్లోనూ దీనిపై ఎంపీల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఈ నేపథ్యంలో రాజ్యసభ ఎంపీ,

మిగతా 2లో..

# అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు

- రైతుల అభివృద్ధికి అనేక రకాల చర్యలు
- రుణమాఫీ, రైతుభరోసా వంటి పథకాల అమలు
- రికార్డుస్థాయిలో 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి
- తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉంది
- గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచింది
- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు
- తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ప్రసంగం
- సభకు హాజరైన విపక్షనేత కెసిఆర్



హైదరాబాద్, మార్చి 12, (వార్త వేదిక సూర్య): అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు వేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రశంసించారు. మా ప్రభుత్వం సామాజిక న్యాయం సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. తెలంగాణకు రైతులే ఆత్మ అని, వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలు అని జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు. 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి చేసి దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని ప్రశంసించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు బుధవారం ఉదయం గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రసంగించారు. తెలంగాణ భౌగోళిక ప్రాంతమే కాదని, ఒక భావోద్వేగ ప్రాంతమని, స్థిరత్వం, దృఢ సంకల్పానికి గుర్తు తెలంగాణ అని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉందని, రైతులకు మద్దతివ్వడం వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే తమ బాధ్యత అని, దేశంలోనే అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని తెలియజేశారు. రైతులకు రుణమాఫీ చేశామని, ఇదే రైతుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 25.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని, ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతులకు అందిస్తున్నామని, రైతు నేస్తం అమలు చేస్తున్నామని, వరికి రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నామని, రైతుల కోసం వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. గేమ్‌ఛేంజర్‌గా

మిగతా 2లో..



## 19న తెలంగాణ బడ్జెట్..

### 27 వరకు అసెంబ్లీ సమావేశాలు

హైదరాబాద్, మార్చి 12, (వార్త వేదిక సూర్య): తెలంగాణ స్పీకర్ ప్రసాద్ కుమార్ అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశం ముగిసింది.. బడ్జెట్ సమావేశాలు ఈ నెల 27 వరకు నిర్వహించాలని నిర్ణయించారు. 19న ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టనుంది. 13న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరగనుంది. 14న హోలీ సందర్భంగా అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. ఈ నెల 21 నుంచి 26 వరకు వివిధ పద్దులపై సభలో చర్చ చేపట్టను న్నారు. ఈ నెల 27 వరకు తెలంగాణ బడ్జెట్ సమావేశాలు జరుగనున్నాయి. బుధవారం బడ్జెట్ సమావేశాలు ప్రారంభ మయ్యాయి. తొలిరోజు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించారు.

మిగతా 2లో..



## అసెంబ్లీ సమావేశాలకు విధిగా హాజరు కావాలి

- ప్రతి విషయంలోనూ అవగాహనతో ఉండాలి
- విపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలి
- సిఎల్‌పి భేటీ సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు

హైదరాబాద్,మార్చి12(వార్త వేదిక సూర్య): అసెంబ్లీ సమావేశాలకు అందరు ఎమ్మెల్యేలు తప్పనిసరిగా హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రతిపక్షాలు గందరగోళం చేసే ప్రయత్నం చేస్తాయని, సంయమనంతో వ్యవహరించాలని సీఎం సూచించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని పలు సూచనలు చేశారు. సభలో వ్యవహరించాల్సిన విధానంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. ప్రజా ప్రభుత్వంలో ఇవి రెండో పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలని, అత్యంత కీలకమైనవిగా సీఎం స్పష్టం చేశారు. ఈ 15నెలల్లో ప్రజా ప్రభుత్వం చేపట్టిన

మిగతా 2లో..



## తెలంగాణలో మండే కాలం

- ఎండల తీవ్రత పెరుగుతోంది
- వాతావరణశాఖ హెచ్చరిక

హైదరాబాద్,మార్చి12(వార్త వేదిక సూర్య): మార్చి 13 నుంచి తెలంగాణలో ఎండలు కాక పుట్టించనున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. వేడి గాలులతో, వడగాల్పులతో వాతావరణం మార్చిలోనే మే నెల ఎండలను తలపించనుంది. హైదరాబాద్ నగరంలో పగటి పూట ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానున్నాయి. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, యాదాద్రి, మెదక్, సిద్ధిపేట్, సిరిసిల్ల, కామారెడ్డి, జనగామ, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానుంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్,

మిగతా 2లో..

## గవర్నర్ ప్రసంగంలో దశ లేదు, దిశ లేదు

- గవర్నర్లు మారారు తప్ప ప్రసంగం మారలేదు
- సీఎం స్తుతి, అసత్యాలు తప్ప కొత్తగా ఏం లేదు
- ప్రసంగం మొత్తం అర్ధ సత్యాలు, అబద్దాలు, అవాస్తవాలు
- ఏడాదిన్నర పాలన వైఫల్యానికి నిదర్శనం గవర్నర్ ప్రసంగం
- అబద్దాల ప్రచారానికి గవర్నర్ ను సైతం వాడుకున్న చరిత్ర కాంగ్రెస్‌ది.
- గవర్నర్ ప్రసంగంపై మాజీ మంత్రి హరీశ్ రావు



హైదరాబాద్, మార్చి 12, (వార్త వేదిక సూర్య): గతేడాది గవర్నర్ ప్రసంగానికి, ఈసారి గవర్నర్ ప్రసంగానికి తేడా ఏం లేదు. గవర్నర్లు మారారు తప్ప, ప్రసంగాలు మారలేదు. చేయనివి చేసినట్లు, ఇవ్వని ఇచ్చినట్లు.. ఇట్ల అబద్దాలు, అవాస్తవాలతో కూడిన ప్రసంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ తో చెప్పించింది. ఏడాదిన్నర ప్రభుత్వ పాలనా వైఫల్యానికి గవర్నర్ ప్రసంగం నిదర్శనం. రేవంతు అబద్దాల ప్రచారాన్ని నమ్మించేందుకు గవర్నర్ ని కూడా వాడుకోవడం సిగ్గుచేటు. గవర్నర్ మహాత్మ గాంధీ గారు చెప్పిన మాటలతో 32 పేజీల ప్రసంగం మొదలు పెట్టారు."నిన్ను నువ్వు కనుగొనడానికి అత్యుత్తమ మార్గం ఇతరుల సేవలో నిమగ్నమవ్వడమే" అని.

నిజానికి రేవంత్ రెడ్డి అత్యుత్తమ మార్గం డిల్లీ సేవలో, చంద్ర బాబు సేవలో నిమగ్నం అయ్యాడని తెలంగాణ ప్రజలు భావి స్తున్నరు. ట్రాన్స్ ఫార్మింగ్ లైవ్స్ అన్నరు. ఎవరి లైవ్స్ ట్రాన్స్ ఫార్మ్ చేసారు.లగచర్ల, న్యాల్కల్, అశోక్‌నగర్‌లో రైతులను, నిరుద్యోగుల ను పోలీసులతో కొట్టించడం, ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ఇదేనా మీరు చెప్పిన ట్రాన్స్ ఫార్మింగ్ లైవ్స్.

ఇవ్వాళ కూడా ఇద్దరు జర్నలిస్టులను అరెస్టు చేసి ప్రజాపాలన పేరిట పెద్ద ట్రాన్స్ ఫర్మేషన్ చేశారు. ఇంక్లూసివ్ డెవలప్ మెంట్ అంటే అన్ని వర్గాల ప్రజల డెవెలప్మెంట్ కావాలి. అంతే గానీ కాంగ్రెస్ మంత్రులు, నాయకుల డెవలప్మెంట్

మిగతా 2లో..

## గాంధీభవన్లో ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం

- రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలు
- 1,62,000 కోట్లు అప్పుచేసి ఒక్కటంటే ఒక్క పథకాన్ని ప్రాజెక్టును ప్రారంభించని అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.
- పోయిన సంవత్సరం ప్రభుత్వం చెప్పిన 40000 కోట్ల రూపాయల పెట్టుబడుల్లో 40 పైసలు అయిన వచ్చాయా?
- ముఖ్యమంత్రికి దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయాలి?
- గవర్నర్ ప్రసంగంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం



హైదరాబాద్, మార్చి 12, (వార్త వేదిక సూర్య): అసెంబ్లీలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేసిన బడ్జెట్ ప్రసంగం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రసంగం గవర్నర్ స్థాయికి తగినదిగా లేదని, గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్ మీట్‌లా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ నోటి వెంబడి

మిగతా 2లో..

# విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నాం..

- రాష్ట్రానికి కేసీఆర్ ఆర్థికంగా క్యాన్సర్ ఇచ్చారు.
- ప్రభుత్వ స్కూళ్లలో విద్యాప్రమాణాలు పెంచేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్
- కేసీఆర్ ఫ్యామిలీలో జాబ్స్ పోతేనే నిరుద్యోగులకు జాబ్స్ వస్తున్నాయి
- అబద్ధాల ప్రాతిపదికన రాష్ట్రాన్ని నడపను
- ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి
- విద్యాశాఖలో 1532 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- 1292 జూనియర్ లెక్చరర్స్, 240 పాలిటెక్నిక్ లెక్చరర్స్ పోస్టులకు నియామక పత్రాలు అందజేసిన సీఎం



హైదరాబాద్, మార్చి 12, (వార్త వేదిక సూర్య): ఇవాళ ఉద్యోగ నియామక పత్రాలు అందుకుంటున్న అందరికీ అభినందనలు. ఇది మీకు కేవలం ఉద్యోగం మాత్రమే కాదు.. ఇది ఒక భావోద్వేగం. తెలంగాణ రాష్ట్ర సాధనలో నిరుద్యోగుల పాత్ర క్రియాశీలకమైంది. కానీ గత ప్రభుత్వం నిరుద్యోగుల విషయంలో చిత్తశు ద్ధి చూపలేదు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటులో మీ కృషి, పట్టుదల ఉంది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మీ జీవితంలో పన్నెండేళ్ళు వృథా అయింది. అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 55163 ఉద్యోగాలను భర్తీ చేశాం.. తెలంగాణ ఉద్యమానికి పునాదిగా మారిన నిరుద్యోగుల సమస్యకు మేం శాశ్వత పరిష్కారం చూపామన్న సంతృప్తి మాకుంది. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉంది. దేశ ఆర్థిక భవిష్యత్ విద్యాశాఖతో ముడిపడి ఉంది. అలాంటి శాఖలో మీరు ఉద్యోగ నియామక పత్రాలు అందుకోవడం గొప్ప విషయం. ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న టీచర్ల బదిలీలు, పదోన్నతుల సమస్యను పరిష్కరించి విద్యాశాఖను ప్రక్షాళన చేశాం. విద్యా ప్రమాణాలు తగ్గిపోవడం ఆందోళన కలిగించే విషయం. ఇది తెలంగాణ రాష్ట్రానికి అవమానకరం. అందుకే విద్య ప్రమాణాలు పెంచేందుకు మీరంతా ఒక

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# అసెంబ్లీ సమావేశాలకు విధిగా హాజరు కావాలి

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలపై పూర్తిగా చర్చించుకునేందుకు ఈ సమావేశాల్లో అవకాశం ఉంటున్నారు. సభ్యులందరూ కచ్చితంగా రావాల్సిందేనని, ప్రతిపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలన్నారు. సమావేశాల్లో సభ్యులంతా సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. అంశాల వారీగా బ్రీఫ్ అయి సభకు రావాలని తెలిపారు. సభ్యుల హాజరుపై ప్రభుత్వ విప్‌లు పర్యవేక్షించాలని సూచించారు. కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీని నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ సందర్భంగా సీఎం అసహనం వ్యక్తం చేశారు. హాజరైతేనే సభలో ఏం జరుగుతుందో తెలుస్తుందన్నారు. సీఎల్పీ భేటీలో మాట్లాడుతుండగా బయటకు వెళ్లిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌పై సీఎం అసహనం వ్యక్తం చేశారు. కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. 'చాలామంది సీరియస్‌గా పనిచేయట్లేదు. ఒకసారి గెలవడం గొప్పకాదు. మరోసారి అసెంబ్లీకి రావడమే గొప్ప. చాలా మంది బీఆర్ ఎస్ పట్ల సైలెంట్‌గా ఉంటున్నారు. అలా చేస్తే మీ మీద అభ్యర్థిని పెట్టరు అనుకుంటున్నారా.. అలా అస్సలు ఊహించుకోకండి. వాళ్ల గురించి నాకు బాగా తెలుసు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత అన్నింటికీ ధైర్యంగా ముందుకెళ్లాలి' అంటూ చెప్పుకొచ్చారు సీఎం రేవంత్. మీటింగ్ మధ్యలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ బయటకు వెళ్లడంపై సీఎం రేవంత్ సీరియస్ అయ్యారు. 'ఓ వైపు నేను ఇంత సీరియస్ గా మాట్లాడుతుంటే అతనేంటి అలా వెళ్తున్నారు. ఇంత నాన్ సీరియస్ గా ఉంటే ఎలా.. మనం మరోసారి గెలవాలంటే చాలా సీరియస్ గా పనిచేయాల్సిందే. రాజకీయాలు అంటే పిల్లలాటలు కాదు. అందరం కలిసి పనిచేస్తేనే మరోసారి మన ప్రభుత్వం వస్తుంది. కొందరి వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు రావొద్దు. ఇక నుంచి అందరూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండాలి. వచ్చే నెల 6వ తేదీ నుంచి అన్ని జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి లంచ్ మీటింగ్ పెట్టుకుందాం. అందరి పనితీరుపై చర్చిద్దాం' అంటూ సీరియస్ గా క్లాస్ తీసుకున్నారు.

# తెలంగాణలో మండే కాలం

(మొదటి పేజీ తరువాయి)

ఆసిఫాబాద్, మంచిర్యాల, నారాయణ్ పేట్, వనపర్తి, గద్వాల్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల నుంచి 43 డిగ్రీల సెల్సియస్ వరకూ నమోదవుతుందని వాతావరణ శాఖ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎండలు మండుతున్నాయి. వేసవికాలం ప్రారంభమైన మొదట్లోనే టెంపరేచర్ 40 డిగ్రీలకు చేరువలో ఉంది. మరో రెండు నెలలు వేసవి కాలం ఉండడంతో ప్రస్తుత ఉష్ణోగ్రతలను చూసి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి ఎండలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. గత మూడునాలుగు రోజుల నుంచి సూర్యాపేట జిల్లాలో నాలుగు ప్రాంతాల్లో 38 డిగ్రీలకు పైగా, 10 ప్రాంతాల్లో 37 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరోవైపు వర్షాభావ పరిస్థితుల కారణంగా బోరుబావుల్లో నీరు తగ్గిపోయి పంటలు ఎండిపోతున్నాయి. ఏప్రిల్, మే నెలల్లో సాధారణంగా 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. కానీ మార్చి రెండో వారంలోనే 35 డిగ్రీలకు చేరుకొని ఆ తర్వాత 40కి అటు ఇటుగా నమోదవుతుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మార్చి 4న 39.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అంతకుముందు వారం రోజులుగా సాధారణ ఉష్ణోగ్రతలు ఉన్నాయి. ఈనెల 1న 33 డిగ్రీలు, 2న 35 డిగ్రీలు, 3న మరో రెండు డిగ్రీలు పెరిగి 37కు చేరింది. ఈనెల 4న ఏకంగా 39.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బుధవారం నాలుగు మండలాల్లో 38.03 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఈ ఎండలను చూస్తున్న జనం రానున్న రోజుల్లో ఎలా ఉంటుందోనని భయపడుతున్నారు.

## తెలంగాణ ఇమేజ్‌ను పెంచిన ఐటీ, పరిశ్రమల శాఖ

(మొదటి పేజీ తరువాయి)

పట్టణాభివృద్ధి, ఇంధన శాఖల ప్రీ బడ్జెట్ సమావేశాలు జరిగాయి. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి డిప్యూటీ సీఎం ఐటీ, పరిశ్రమల శాఖ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ బాధ్యతలు కార్పొరేట్ సంస్థలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రతి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్వాహణ బాధ్యతను ఒక్కో కార్పొరేట్ కంపెనీకి CSR నిధులు భాగంగా అప్పగిస్తామని పరిశ్రమల శాఖ అధికారులు డిప్యూటీ సీఎంకు వివరించారు.

భారీ పరిశ్రమలకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలను దశలవారీగా విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో మెగా లెదర్ పార్కులు, మినీ లెదర్ పార్కుల ప్రగతిని సమీక్షించారు. లెదర్ పార్కులకు కేటాయించిన స్థలాలు ఆక్రమణలకు గురి కాకుండా విలువైన స్థలాలను కాపాడాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. మూడవ శ్రేణి పట్టణాలకు ఐటీ టవర్స్ విస్తరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రానికి హైదరాబాద్ తలమానికం అందుకు అనుగుణంగా మహానగరం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకుని, ప్రగతిలో ఉన్న పనులను వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

రాష్ట్ర నలుమూలల నుంచి ఉపాధి, పెట్టుబడుల దృష్ట్యా పెద్ద ఎత్తున ప్రతి ఏటా వలసలు పెరుగుతున్నాయి అందుకు అనుగుణంగా రహదారులు, విద్యుత్తు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మున్సిపల్, పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి ఆ మేరకు నిధులు కేటాయిస్తామని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తే పట్టణీకరణ వేగవంతం అవుతుందన్నారు. రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు చేపట్టాలని తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామని తెలిపారు. గ్రీన్ పవర్‌కు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఇంధన శాఖ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సప్లై కాస్ట్ తగ్గించుకోవాలని, రెప్ప పాటు కూడా కరెంటు అంతరాయం లేకుండా చూసుకోవాలి, వేసవిలో పంటలు ఎండిపోకుండా విద్యుత్ ఉన్నత అధికారులు నిత్యం పర్యవేక్షణ చేయాలని తెలిపారు. వేసవి నేపథ్యంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా విద్యుత్ డిమాండ్ పెరుగు తుంది, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ప్రాధాన్యత రంగమైన ఇంధన శాఖకు ఆ మేరకు బడ్జెట్లో కేటాయింపులు ఉంటాయని డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశాల్లో స్పెషల్ చీఫ్ సెక్రటరీలు రామకృష్ణారావు, జయేష్ రంజన్, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ మార్ సుల్తాన్య, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, పరిశ్రమల శాఖ అధికారులు విష్ణువర్ధన్ రెడ్డి, మెట్రో వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తొందరగా పిల్లలను కనండి

(మొదటి పేజీ తరువాయి)

కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. అయితే ఎక్కువ మందిని మాత్రం కనొద్దని సూచించారు. ' 2026 తర్వాత అమల్లోకి వచ్చే ఈ డీలిమిటేషన్ పక్రియ జనాభా ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాలను తిరిగి రూపొందిస్తుంది. రాష్ట్రాల్లోని జనాభాకు సరైన ప్రాతినిధ్యం లభించేలా పార్లమెంటులో, అసెంబ్లీల్లో సీట్లుండేలా చూసే పక్రియలో ఎక్కువ సీట్లు ఇవ్వాలంటే, కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు జనాభా సంఖ్యను పర్యవేక్షిస్తోంది. తమిళనాడుతోసహా దక్షిణాది రాష్ట్రాలు దశాబ్దాలుగా జననాల రేటను నియంత్రిస్తూ వస్తున్నాయని, దీని మూలంగా పార్లమెంటరీ ప్రాతినిధ్యంలో వాటి వాటా తగ్గే అవకాశం ఉంది ' అని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తమిళనాడు నుంచి 39 మంది ఎంపీలు ఉన్నారని, రాష్ట్ర జనాభఋా 7 కోట్లు కాబట్టి , డీలిమిటేషన్ పక్రియ అమల్లోకి వస్తే ఆ సంఖ్య 31 కి తగ్గుతుందని ఆయన అన్నారు. అయితే ఎక్కువ జనాభా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలు మాత్రం 100 కు పైగా సీట్లు పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డి సర్కారుతో తాడోపేడో తేల్చుకోవడానికి ఎమ్మార్పీఎస్ సిద్ధం

నల్లగొండ జిల్లా బ్యూరో (వార్త వేదిక సూర్య): నల్లగొండ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నిరవధిక దీక్షలు రెండో రోజుకు చేరుకున్న సందర్భంగా ఎంఎస్పి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం మాదిగలు మాట్లాడుతూ....



ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ చట్టం అయ్యేంతవరకు ఉద్యోగ నియమాకాలని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎస్ సి రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై మహాజననేత మానవతా ఉద్యమాల పితామహుడు పద్మశ్రీ అవార్డ్ గ్రహీత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పడ్డ ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగ హక్కులే కాదు మానవ హక్కుల సాధన కోసం పోరాటాలు చేసి ఫలితాలు సాధించిన చరిత్ర అందరికీ విధితమే. ఎస్ సి రిజర్వేషన్ల వర్గీకరణ చట్టంకై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉన్నామని చెప్తూ మాదిగ, మాదిగ ఉపకులాలను మోసం చేస్తున్నాడని రేవంత్ రెడ్డి సర్కారుతో తాడోపేడు తేల్చుకోవడానికి ఎంఆర్పిఎస్ సిద్ధమవుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇకనైనా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను వెంటనే అమలు చేయాలని గ్రూప్1,2,3 మరియు ఇతర ఉద్యోగ నియామకాలను వెంటనే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.

ఈ దీక్ష శిబిరంలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కురుపాటి కమలమ్మ, ఎం ఎస్ పి నియోజకవర్గ ఇన్చార్జ్ కొమిరె స్వామి మాదిగ, నల్లగొండ నియోజకవర్గ ఇన్చార్జి బొజ్జ దేవయ్య మాదిగ, జిల్లా కార్యదర్శి తరి ఏడుకొండలు, జిల్లా ఉపాధ్యక్షులు రణవీర్, ఎమ్మార్పీఎస్ నల్లగొండ పట్టణ అధ్యక్షులు మాసారం వెంకన్న మాదిగ, జిల్లా నాయకులు చింత శివశంకర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోలే జయ కుమార్, పెరిక హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# త్రిభాషా సూత్రం ముమ్మాటికీ సమ్మతమే

(మొదటి పేజీ తరువాయి)

ప్రముఖ వితరణశీలి సుధామూర్తి దీనిపై మాట్లాడుతూ.. త్రిభాషా సూత్రానికి మద్దతు పలికారు. ఎక్కువ భాషలు నేర్చుకోవడం పిల్లలకే మంచిదన్నారు. 'ఒక వ్యక్తి అనేక భాషలు నేర్చుకోవాలని సూచిస్తాను. నాకు 7-8 భాషలు వచ్చు. నేర్చుకోవడాన్ని నేను చాలా ఇష్టపడతా. పిల్లలు కూడా దీని వల్ల మంచి ప్రయోజనాలు పొందుతారు' అని సుధామూర్తి అభిప్రాయం వ్యక్తం చేశారు. హిందీ వివాదం వేళ ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. త్రిభాషా సూత్రం అమలుపై ప్రతిపక్షాలు, ముఖ్యంగా డీఎంకే పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇటీవల కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం దీనిపై మాట్లాడుతూ.. 'ద్విభాషా పద్ధతిపై తమిళనాడు చాలా స్పష్టంగా ఉంది. ప్రపంచ శాస్త్ర, సాంకేతికత, వాణిజ్య విధానాలతో అనుసంధానం కోసం ఆంగ్లం నేర్చుకోవాలి. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవడం కోసం తమిళం ఉండాలి. ఒకవేళ మూడో భాషను నేర్చుకోవాలంటే అది విద్యార్థుల అభీష్టానికి వదిలేయాలి. అంతేగానీ.. తప్పనిసరి అంటూ బలవంతంగా రుద్దకూడదు. కేంద్రం చర్యలను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం' అని అన్నారు. అయితే, ప్రతిపక్షాల ఆరోపణలను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తిప్పికొట్టారు.

# విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నాం..

(మొదటి పేజీ తరువాయి)

భావోద్వేగంతో ఉద్యోగ బాధ్యత నిర్వర్తించాలి. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను తీర్చి దిద్దాలి. ప్రతీ ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గు తోంది. ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. ఎక్కడ లోపం ఉందో ఒక్కసారి ఆలోచన




చేయండి. విద్యార్థులపై ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు. అది వారి భవిష్యత్ కు పెట్టుబడి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గుతుందో మూలాలను పరిశీలించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ స్కూళ్లలో విద్యాప్రమాణాలు పెంచేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ను నిర్మించబోతున్నాం.ఇటీవలే 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం రూ.11000 కోట్లు కేటాయించాం. విద్యార్థి, నిరుద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం.

ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చి దిద్దాల్సిన అవసరం ఉంది. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీతో పాటు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ అథారిటీని ఏర్పాటు చేసుకుంటున్నాం. క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తోంది.క్రికెట్ లో రాణించిన సిరాజ్ కోసం నిబంధనలు సడలించి ఉద్యోగం ఇచ్చాం. బాక్సింగ్ లోరాణించిన నిఖత్ జరీన్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించాం. పారాలింపిక్స్‌లో రాణించిన దీప్తి జీవాంజీకి ఇంటి స్థలంతో పాటు ఉద్యోగం ఇచ్చాం.

కొంతమంది స్ట్రేచర్ స్ట్రేచర్ అని మాట్లాడుతున్నారు. స్ట్రేచర్ ఉందని విర్రవీగినవారు స్ట్రెచర్ మీదకు వెళ్లారు. స్ట్రేచర్ అనేది స్థానానికి తప్ప వ్యక్తులకు ఉండదు. కెసిఆర్ మాకు వారసత్వంగా ఇచ్చింది అప్పులు, తప్పులు మాత్రమే. ప్రతీ నెలా రూ. 6500 కోట్లు కెసిఆర్ చేసిన అప్పులు తప్పులకే సరిపోతుంది. రాష్ట్రానికి కేసీఆర్ ఆర్థికంగా క్యాన్సర్ ఇచ్చారు. క్యాన్సర్ ముదురుతుంటే రాష్ట్రం దివాళా తీసిందంటారా అని అంటున్నారు. వాస్తవాన్ని ఎన్నాళ్ళు దాచిపెడతారు? నేను వాస్తవాలు చెబుతుంటే దిగిపో దిగిపో అని మాట్లాడుతున్నారు. కేసీఆర్ ఫ్యామిలీలో జాబ్స్ పోతేనే నిరుద్యోగులకు జాబ్స్ వస్తున్నాయి. అధికారంలో ఉన్న వాళ్ల ఉద్యోగాలు తీసేస్తే మీ ఉద్యోగాలు మీకు వస్తాయని ఆరోజే చెప్పాను. గద్దె నెక్కిన వాళ్లు విర్ర వీగుతుంటే మీరందరూ పట్టు దలతో తండ్రి, కొడుకు, బిడ్డ, అల్లుడు ఉద్యోగాలను తొలగిం చడం వల్లే మీరు ఈ శాశ్వత ఉద్యోగాలను అంది పుచ్చుకున్నారు.

కేసీఆర్ కుటుంబం మొత్తం ఫ్యామిలీ ప్యాకేజ్ లా అబద్ధాలు మాట్లాడుతున్నారు. అబద్ధాల ప్రాతిపదికన నేను రాష్ట్రాన్ని నడపను. వాస్తవాలు మీతో పంచుకుని రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తా. తెలంగాణలో భావితరాల భవిష్యత్ నిర్మాణానికి మీ సహకారం అవసరం.

# 19న తెలంగాణ బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం శాసన సభ రేపటికి వాయిదా పడింది. ఆ తర్వాత అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన బీఏసీ సమావేశం జరిగింది. శాసనసభ భవనంలోని స్పీకర్ చాంబర్‌లో జరిగిన సమావేశంలో ప్రభుత్వం తరఫున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీఆర్ఎస్ పార్టీ తరఫున మాజీ మంత్రులు హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, సీపీఐ నుంచి కూనమనేని సాంబశివ రావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఈ నెల 19న రాష్ట్ర బడ్జెట్‌ని ప్రవేశ పెట్టేందుకు తీర్మానించారు. గురువారం (13న) గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనున్నది. 14న హోలీ పండుగ సందర్భంగా అసెంబ్లీకి సెలవు ఉంటుంది. 15 గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ ఉంటుంది.. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఉంటాయి. 16న ఆదివారం సెలవు ఉంటుంది. 17, 18 ప్రభుత్వ బిజినెస్ ఉంటుందని.. రిజర్వేషన్ల బిల్లులు ప్రవేశ పెట్టే అవకాశం ఉంది. 19న అసెంబ్లీలో ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశపెడుతారు. 20న సెలవు, 21న బడ్జెట్‌పై సాధారణ చర్చ ఉంటుంది. 22, 24, 25, 26 పద్దులపై, 27 ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ జరుగనున్నది.

# అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

మహాలక్ష్మి పథకం నిలిచిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణి కల్పిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ వివరించారు. ఘనమైన సంస్కృతి నిలయం తెలంగాణ అని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రజల కోసం గద్దర్, అంజయ్య వంటి ఎందరో కృషి చేశారన్నారు. జననీ జయకేతనం రాష్ట్ర గీతంగా చేసుకున్నామని తెలిపారు. సామాజిక న్యాయం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించుకున్నామన్నారు. తెలంగాణ ప్రజల కలల సాకారానికే ఈ బడ్జెట్ అని అన్నారు. ప్రజలే కేంద్రంగా పాలన కొనసాగుతోందని గవర్నర్ వెల్లడించారు. ల్గ÷తులకు మద్దతివ్వడం, వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. దేశంలోనే ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రైతులకు రుణమాఫీ చేశామని.. ఇదే రైతుల పట్ల చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 23.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని తెలిపారు. ప్రజలే కేంద్రంగా పాలన సాగుతోందని, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు, మహిళలు, యువతకు అన్ని విధాలా సహకారం అందిస్తామని చెప్పారు. రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఘనమైన సంస్కృతికి నిలయం తెలంగాణ అని పేర్కొన్నారు. తెలంగాణ పురోగమించడమే కాదు.. రూపాంతరం చెందుతోందన్నారు. సమ్మిళిత, స్వయం సమృద్ధి, సాధికార తెలంగాణ విజన్‌తో పని చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సమృద్ధికి దిక్సూచిగా ఉండేలా తెలంగాణ నమూనా ఉండాలని, తెలంగాణ భౌగోళిక పాత్రమే కాదు.. ఒక భావోద్వేగమన్నారు. తెలంగాణ స్థిరత్వం, దృఢసంకల్పానికి గుర్తు అన్నారు.రైతుల స్వేదం, కష్టం మన ప్రజలను పోషిస్తోందన్నారు. 260లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తితో దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని తెలిపారు. ఇది మన రైతుల స్థిరత్వం, అంకిత భావానికి ఓ సాక్ష్యమన్నారు. రూ.2లక్షల పంట రుణమాఫీని అమలు చేస్తున్నట్లు గవర్నర్ పేర్కొన్నారు. ఇది ప్రభుత్వం చేసిన వాగ్దానాల నిర్దిష్ట కాల అమలుకు సాక్ష్యమన్నారు. రైతు భరోసా కింద నేరుగా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా యువతకు సాధికారత లభిస్తోంది. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అగ్రశ్రేణి శిక్షణ అందుతోంది. సివిల్ సర్వీసు పరీక్షల ఆశావహుల కోసం రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం తెచ్చాం. ఆరోగ్యశ్రీ పథకం కవరేజీ రూ.10 లక్షల వరకు పెంచాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లు ప్రతి పాదించాం. ఎస్సీ ఉపవర్గీకరణ కోసం బిల్లును ప్రవేశపెట్టనున్నామని గవర్నర్ అన్నారు.

# గాంధీభవన్లో ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం

(మొదటి పేజీ తరువాయి)

అబద్ధాలు, అర్ధసత్యాలు, అస త్యాలు చెప్పించి ఆయన స్థాయిని దిగజార్చిందని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ కొత్త విషయాలు లేదా ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారంటీలపై బడ్జెట్ ప్రసంగంలో స్పష్టత ఇస్తారని, గత 15 నెలల పేలవమైన పరిపాలనపై ప్రాయశ్చిత్తం చేసుకుంటారని ఆశించామని, కానీ అలాంటిదేమీ జరగలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఘోర వైఫల్యంతో రాష్ట్రంలో రైతులు ఆరిగోసలు పడుతున్నారని, పంటలు ఎండిపోతున్నాయని, 480 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నప్పటికీ గవర్నర్ ప్రసంగంలో ఆ కుటుంబాలకు భరోసా ఇచ్చే ఒక్క మాట కూడా లేదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో ఎక్కడా 25-30 శాతానికి మించి రుణమాఫీ జరగలేదని, ఒక్క గ్రామంలోనైనా 100 శాతం రుణమాఫీ జరిగితే బీఆర్ఎస్ నాయకులు రాజీనామా చేస్తామని సవాల్ విసిరినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని కేటీఆర్ తెలిపారు. అయినప్పటికీ, గవర్నర్ నోటి ద్వారా రుణమాఫీ పూర్తయిందని, లక్షలాది రైతులు సంతోషంగా ఉన్నారని అబద్ధాలు చెప్పించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు రుణమాఫీ, పెట్టుబడి సాయం అందక ఆగమాగుతుంటే, రైతు బంధు అందిందని, కూలీలకు సంవత్సరానికి 12,000 ఇస్తున్నామని గవర్నర్ నోటి ద్వారా అసత్యాలు చెప్పించారని కేటీఆర్ విమర్శించారు.

సాగు నీటి సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోందని, కేవలం కేసీఆర్ గారిపై గుడ్డి ద్వేషంతో మేడిగడ్డ బ్యారేజీని 15 నెలలుగా రిపేర్ చేయకుండా ఎండబెట్టడంతో గోదావరి పరివాహకంలో పంటలు ఎండిపోతున్నాయని, దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి చేతగానితనంతో లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని, రైతులు పొలాల్లో గొర్లు, బర్లు మేపుతున్నారని, గవర్నర్ ప్రసంగంలో ఈ సమస్యలపై ఒక్క మాట కూడా లేదన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్ర సచివాలయంలోనూ జరగని ఘోర సంఘటన తెలంగాణ సచివాలయంలో జరిగిందన్న కేటీఆర్, 20 శాతం కమీషన్ ఇవ్వకపోతే బిల్లులు ఇవ్వడం లేదని కాంట్రాక్టర్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చాంబర్ ముందు ధర్నా చేసిన సంఘటన దీనికి నిదర్శనమని ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి విజన్ లేదు, కేవలం 20 శాతం కమీషన్ మాత్రమే ఉందని మండిపడ్డారు. ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు ఇవ్వకుండా, గురుకులాల్లో తిండి పెట్టకుండా పిల్లలను చంపుతున్న అరాచక ప్రభుత్వం రేవంత్ రెడ్డి దని మండిపడ్డ కేటీఆర్, 83 మంది విద్యార్థుల మరణాలపై గవర్నర్ ప్రసంగంలో ఒక్క సానుభూతి మాట కూడా లేదని విచారం వ్యక్తం చేశారు.

దావోస్‌లో 1.79 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని గవర్నర్ ద్వారా అబద్ధాలు చెప్పించారని, గత ఏడాది చెప్పిన 40,000 కోట్లలో ఒక్క పైసా కూడా రాలేదని, ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో తెచ్చిన కేయిన్స్ (3,800 కోట్లు), కార్నింగ్ (1,000 కోట్లు), ప్రీమియర్ ఎనర్జీ (1,700 కోట్లు) వంటి పెట్టుబడులు రేవంత్ రెడ్డి అసమర్థతతో గుజరాత్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లకు తరలిపోయాయని విమర్శించారు. కులగణన పేరుతో %దీజ%లను మోసం చేసి, రిజర్వేషన్లపై దగా చేసిన ఈ ప్రభుత్వం, దీనిని ప్రశ్నించిన ఒక కాంగ్రెస్ ఎమ్మెల్సీని సస్పెండ్ చేసిందని ఆరోపించారు.

కాంగ్రెస్ తల్లి, రాహుల్ గాంధీ తండ్రి విగ్రహాలను సెక్రటేరియట్‌లో, ముందు పెట్టి తెలంగాణను ఉద్ధరించినట్టు కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ తల్లిని, రాహుల్ తండ్రిని తిరిగి గాంధీ భవన్‌కు పంపిస్తామని స్పష్టం చేశారు.

## గవర్నర్ ప్రసంగంలో దశ లేదు, దిశ లేదు

(మొదటి పేజీ తరువాయి)

కాదు. డిల్లీ డెవలప్ మెంట్ కాదు. 20శాతం కమిషన్లు తీసుకోవడమేనా మీరు చెప్పిన ఇంక్లూసివ్ డెవలప్మెంట్? ప్రజల సేవ ఎక్కడిది, స్వయం సేవా, ఢిల్లీ సేవలో తరిస్తున్నరు రేవంత్ రెడ్డి, మంత్రి వర్గం.తెలంగాణ తల్లి విగ్రహం మార్చారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టే చోట రాహల్ గాంధీ తండ్రి విగ్రహం పెట్టారు. తెలంగాణ సంస్కృతి అభివృద్ధికి చేపట్టిన చర్యలుగా భావించాలా? వ్యవసాయం పెంచింది ఎవరు గొప్పలు చెబుతున్నరు? 34లక్షల ఎకరాల నుంచి కోటి ఎకరాల మాగాణంగా మార్చింది కేసీఆర్ కాదా? కాళేశ్వరం సహా ఇతర ప్రాజెక్టులు, మిషన్ కాకతీయ వల్ల అది సాధ్యమైందన్నది వాస్తవం. గొప్పగా చెప్పిన 260 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి రికార్డు కేసీఆర్ పదేళ్ల కృషితో సాధ్యమైందా, మీ ఏడాదిన్నర పాలనలో సాధ్యమైందా? రుణమాఫీ అనేది పెద్ద బోగస్. 41వేల కోట్ల రుణమాఫీ అన్నరు. బడ్జెట్ లో 31 వేల కోట్లు చెప్పి, 20వేల కోట్లు అని ప్రచారం చేసుకుంటున్నరు.

రైతు భరోసా 15వేలు ఇస్తమని, సిగ్గులేకుండా 12వేలకు తగ్గించి దాన్ని గొప్పగా గవర్నర్ ప్రసంగంలో చెప్పుకున్నరు. రైతు కూలీలకు 12వేలు ఇస్తున్నమని పచ్చి అబద్దం చెప్పించారు. ఇప్పటి వరకు కనీసం ఒక్క రూపాయి అయినా ఎవరి ఖాతాల్లో అయినా పడిందా?

అసలు 566 రైతు వేదికలు కట్టింది ఎవరు. అది కూడా మీ ఘనతేనా? కేసీఆర్ చేసింది కూడా కేసీఆర్ ముందే మీ ఘనత గా చెప్పుకోవడం సిగ్గుచేటు. చేనేతలకు ఉన్న పథకాలన్నీ రద్దు చేసి.. వాళ్లను బలహీనం చేసి.. దెబ్బతీసి.. ఇప్పుడు కొత్త పథకాన్ని ప్రకటించారు. రుణమాఫీ, రైతు భరోసాలాగానే ఈ పథకం అమలూ అంతేనా? అన్ని పంటలకు బోనస్ అని చెప్పి సన్నాలకు పరిమితం చేసారు. ఇంకా 400 కోట్లు పెండింగ్ ఉంది. 1200 కోట్లు ఇచ్చినం అనేది పచ్చి అబద్ధం.

మీరు ఏర్పాటు చేసిన వ్యవసాయ కమిషన్ ఏం చేసింది. యాసంగిలో పంటలు వేయకండి అని చెప్పింది అంతకు మించి చేసిన పనేంటి. 445 రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఏం చేస్తున్నాయి? కనీసం రైతు బీమా డబ్బులు కూడా ఇవ్వడం లేదు.

జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ చేసారు. నిరుద్యోగ భృతి ఊసే లేదు. ఏటా 2లక్షల ఉద్యోగాలు అని యువతను మోసం చేసారు. విద్యావ్యవస్థ నిర్వీర్యం చేసారు. గురుకులాల్లో 83 మంది విద్యార్థులు ప్రాణం కోల్పోయారు. ఆరోగ్య శ్రీ అమలు కావడం లేదు. పోలీసు భద్రత అమలు కావడం లేదు. గొప్పలు మాత్రం చెప్పుకుంటున్నారు. సామాజిక న్యాయం.. బీసీలకు న్యాయం కోసం 42శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసం బిల్లు పెడుతున్నారని పేర్కొన్నారు. బీసీల కులగణన తప్పుల తడకగా చేసి.. ఇప్పుడు ఏ ప్రాతిపదికన బిల్లు పెడతారు? తప్పుల కుల గణన చేసిన రోజును సామాజిక న్యాయ దినోత్సవంగా ఎలా జరుపుతారు? కనీసం అంబేద్కర్ విగ్రహానికి దండ కూడా వేయని వాళ్లు సామాజిక న్యాయ దినోత్సవాన్ని జరుపుతారా? కుల సర్వే చేసినం అంటున్నరు. ఆ సంఖ్య మీద బీసీ సంఘాలే అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. ప్రశ్నించిన వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయడం తప్ప, వాస్తవ లెక్కలు బయటికి చెప్పడం లేదు. ఎస్సీ వర్గీకరణ పూర్తి చేసి ఉద్యోగ నియమకాలు పూర్తి చేస్తమని ఇదే అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ప్రకటించిండు. ఇప్పటికీ ఒక్క అడుగు ముందు పడలేదు. పెట్టుబడులు, పరిశ్రమలు వాపస్ పోతుంటే సిగ్గులేకుండా గొప్పలు చెబుతున్నారు. గుజరాత్‌బీ తమిళనాడు, ఆంధ్రాకు తెలంగాణకు వచ్చిన పరిశ్రమలు తరలిపోతున్నాయని మీడియా కోడై కూస్తున్నది. లక్షా 78వేల కోట్ల పెట్టుబడులు వచ్చినయని గొప్పలు చెబుతున్నరు. అసలు దావోస్‌లో జరిగే ఒప్పందాలు ఎక్స్ ప్రెషన్ ఆఫ్ ఇంటెంట్ అని మీ ఉప ముఖ్యమంత్రి చెప్పిండు. ఇప్పటివరకు మీరు చెప్పిన ఒప్పందాలు ఎన్ని గ్రౌండ్ అయ్యాయి శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఎంఎస్ ఎంఇలు ఇబ్బందులు పడుతుంటే, కొత్త పాలసీ అని డబ్బా కొడుతున్నరు. పోలీసు ఫ్యామిలీలు రోడ్డు ఎక్కినవి. అయినా పోలీసు సంక్షేమం కోసం చర్యలు తీసుకుంటున్నమని డబ్బా కొట్టారు. ముఖ్యమంత్రిపై పొగడ్తలతో గుదిగుచ్చి తయారుచేసిన ప్రసంగం ఇది. పాడిందే పాటరా అన్న చందంగా ఏడాది కాలంగా చెప్తున్నవే మళ్లీ మళ్లీ చెప్పి.. చెప్పించిన నిస్సారమైన ప్రసంగం ఇది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## ఎంపిపిఎస్ ఆర్ కే పురం పాఠశాలలోని ఘనంగా స్థానిక స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



**సికింద్రాబాద్,మార్చి 12(వార్తా వేదిక సూర్య):** మండల ప్రజా పరిషత్ ఎంపిపిఎస్ ఆర్ కే పురం పాఠశాలలోని బుధవారం ఘనంగా స్థానిక స్వపరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చక్కగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలుగా ముస్తాబయ్ పాఠ్యాంశాలు బోధించి బహుమతులు పొందారు. ఈ సందర్భంగా బుధవారం హెడ్ మాస్టర్ (హెచ్.ఎం) కల్పనా మీడియాతో మాట్లాడుతూ... విద్యార్థులందరూ భవిష్యత్తులో వివిధ రంగాలలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా విద్యార్థులందరూ చదువుతోపాటు క్రమశిక్షణ పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు సయ్యద్ రూహీ, టి.వర్షా తదితరులు పాల్గొన్నారు

## పల్లె రవికుమార్‌ను పరామర్శించిన ఎం ఎల్ సి కవిత

**ఎల్ బి నగర్,మార్చి 12(వార్తా వేదిక సూర్య):** బిఆర్ఎస్ భవన్ దగ్గర మంగళవారం జరిగిన ప్రమాదంలో కల్లు గీత కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ పల్లె రవికుమార్ కాలు ఫ్రాక్చర్ కాగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ ఎం ఎల్ సి కల్వకుంట్ల కవిత బుధవారం ఎల్బీనగర్ లోని రవికుమార్ నివాసంలో స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్



రెడ్డితో కలిసి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కాచం సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు కొప్పుల విటల్ రెడ్డి, జిట్టా రాజశేఖర్ రెడ్డి, జీవి సాగర్ రెడ్డి, జిన్నారం విఠల్ రెడ్డి, నాయకులు లోకసాని కొండల్ రెడ్డి, ఆడాల రమేష్, కాల్య శ్రవణ్ కుమార్ అర్చన సేనాపతి, కవిత తదితరులున్నారు.

24

## నేరాల పురోగతిలో సీసీ కెమెరాలు దోహదం

**ఎల్ బి నగర్, మార్చి 12(వార్తా వేదిక సూర్య):** నేరాలు అదుపు చేయడంలో సీసీ కెమెరాలు దోహదపడతాయని బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దులచ్చిరెడ్డి, వనస్థలిపురం సిఐ సిహెచ్. శ్రీనివాస్ అన్నారు. డివిజన్ పరిధిలోని బి.యన్.రెడ్డి నగర్ ఫేజ్ 1 సంక్షేమ సంఘం భవనం, శ్రీదేవి



పోచమ్మ శ్రీ దాసాంజనేయ స్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రారంభించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఎస్సై రవి నాయక్, కాలనీ అధ్యక్షులు పురుషోత్తమ రెడ్డి, దేవి పోచమ్మ ఆలయ ఛైర్మన్ ప్రదీప్ రెడ్డి, ధనరాజ్, లక్ష్మారెడ్డి, బిక్షపతి, నవీన్, రాములు, రవి, పెంటారెడ్డి, జలంధర్ రెడ్డి, కాశీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సోమాజిగూడ డివిజన్‌లో కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ పర్యటన

**సికింద్రాబాద్, మార్చి 12(వార్తా వేదిక సూర్య):** రాబోయే వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని సోమాజిగూడ డివిజన్ పలు ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ వివిధ అధికారులతో కలిసి పర్యటించారు.



ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో ఉన్న గల వర్షం నిటి కాల్వలలో మట్టిని తొలగించే కార్యక్రమం మున్సిపల్ సిబ్బందితో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె మాట్లాడుతూ... ప్రజలకి ఏవిధంగా ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా పనుల్లో నాణ్యతమైన విషయంలో రాజిపడకూడదాని పేర్కొన్నారు. ఆమె వెంట సరిత స్థానిక నేతలు పాల్గొన్నారు.

# సాగునీటి సమస్యకు గత బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణం

**తొర్రూర్, మార్చి 12(వార్తా వేదిక సూర్య):** సాగునీటి సమస్యలు తలెత్తి మా పొలాలు ఎండిపోవడానికి గత ప్రభుత్వ వైఫల్యమే కారణమని మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం సోమవర పుకుంట తండాకు చెందిన రైతులు వాపోయారు. అన్నారు. బుధవారం సోమర్ పుట తండా రైతులు మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కాంట్రాక్టర్ల దగ్గర డబ్బులు తీసుకొని చెక్ డాములు నాణ్యత లోపంగా నిర్మించారని,ఆ చెక్ డ్యాములు నాణ్యత లేకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా కొట్టుకుపోయాయని వాపోయారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రెడ్డిలు ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి సాగునీరు అందేలా కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు బానోత్ కృష్ణ, బానోత్ కిషోర్, బానోత్ డానియల్, బికోజి,భూరో, జ్యోతి, సరిత, శంకర్, రామ్ దాస్, రవి, లాలి, నీల, సురేష్, దేవి తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు బడ్జెట్లో నిధులు కేటాయించాలి

### ముఖ్యమంత్రికి లేఖపై సంతకాల సేకరణ

**నల్లగొండ టౌన్, మార్చి 12 (వార్తా వేదిక సూర్య):** పట్టణాల్లో భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు కోసం 2025 26 బడ్జెట్లో నిధులు కేటాయించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు.బుధవారం పట్టణంలోని 17వ వార్డు ఆర్జాలబావి అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ దగ్గర బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరుతూ ముఖ్యమంత్రి లేఖపై పట్టణ పేదలతో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టి 20 రోజులు పని కి వెళ్లిన భూమిలేని పేద వారికి సంవత్సరానికి 12,000 వేయడం జరుగుతుందని అన్నారు.



2013 కు పూర్వం నల్గొండ పట్టణంలో ఏడు గ్రామపంచాయతీలు విలీనం చేశారని, దాని ద్వారా ఉపాధి హామీ పని కోల్పోవడం జరిగిందని మరియు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పట్టణాల్లో విలీనం చేసిన గ్రామాలు మరియు వ్యవసాయ ఆధారిత శివారు ప్రాంతాల లో నివాసం ఉంటున్న భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయడానికి 2025-26 బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. 16వ తేదీ వరకు సంతకాల సేకరణ, 20న రాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం, 24,25 తేదీలలో ఆర్డీవో కార్యాలయం ముందు రిలే దీక్షలు 28 న జిల్లా కలెక్టరేట్ ముందు జరుగు మహాధర్నా లో పట్టణ పేదలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పేదల సంఘం నాయకులు సుకన్య, దేవకి, పార్వతమ్మ, సైదమ్మ, ఝాన్సీ రాణి, రత్నమ్మ ,లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు మరియు జరిమానా

### - జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

**నల్లగొండ జిల్లా బ్యూరో, (వార్త వేదిక సూర్య):** ముకురాల నిరంజన్ హత్య కేసులో నిందితునికి, జీవిత ఖైతే దుప్పటి జరిమానా విధించినట్టు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు బుధవారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. డిండి పోలీసు స్టేషన్ పరిధిలోని చెర్కుపల్లి గ్రామానికి చెందిన మోకురాల నిరంజన్ తన భార్య రాములమ్మ లకు పిల్లలు లేనందున వీరిని హతమార్చితే వీరి ఆస్తి తమకు దక్కుతుందని దురుద్దేశంతో మోకురాల నిరంజన్ అన్న కొడుకు మొకురాల శేఖర్ తండ్రి బుచ్చయ్య మరియు మరో ఇద్దరు తో కలిసి మే 5 ,, 2019న తన వ్యవసాయ క్షేత్రం వద్ద పని చేస్తుండగా వారిపై కత్తులతో దాడి చేసి అతి కిరాతకంగా హత్య చేశారని తెలిపారు. మోకూరల నిరంజన్ బావమరిది చింతపల్లి వెంకటయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు డిండి పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించి ఛార్జ్ షీట్ కోర్టులో సమర్పించగా బుధవారం ప్రిన్సిపల్ జిల్లా & సెషన్స్ జడ్జి, నల్గొండ కోర్టు నిందితుడు A1 మోకురాల శేఖర్ తండ్రి బుచ్చయ్యకు జీవిత ఖైదు మరియు జరిమానా విధించడం జరిగిందని తెలిపారు.మరో ఇద్దరు నిందితులను నిర్దోషిలుగా తీర్పు వెలువడిచడం జరిగిందని తెలిపారు.



ఈ కేసులో సరైన ఆధారాలను సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన అప్పటి దర్యాప్తు అధికారులు డి.చంద్ర శేఖర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి చంద్రశేఖర్ రెడ్డి ఎస్ఐ కె.భాస్కర్ రెడ్డి , ప్రస్తుత డిండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.సురేష్, డిండి సబ్ ఇన్స్పెక్టర్ డి.రాజు, డిండి సిడిఓ, కే.కృష్ణ, లైజన్ అధికారులు, పి.నరేందర్,ఎన్.మల్లికార్జున్ లను జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ అభినందనలు తెలిపారు.



## ఘనంగా వట్టికోటి నరేష్ జన్మదిన వేడుకలు

**నాంపల్లి మార్చి 12 న్యూస్ (వార్త వేదిక సూర్యా):** బిఆర్ఎస్ నాంపల్లి మండల ప్రధాన కార్యదర్శి వట్టికోటి నరేష్ 35వ జన్మదిన వేడుకలు నాంపల్లి మండల రైతు సమితి మాజీ అధ్యక్షులు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నరేష్ కు రవీందర్ రెడ్డి గారు కేకు కట్ చేయించి శాలువా తో సన్మానించారు.అనంతరం రవీందర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇటువంటి జన్మదిన వేడుకలను మరెన్నో చేసుకోవాలని ఆకాంక్షిస్తూ రాజకీయంగా ఉన్నత స్థానంలో ఎదగాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరు కిరణ్,గడ్డి పుల్లయ్య, నక్క శ్రీనివాసులు , మరగోని గంగయ్య పాల్గొన్నారు.

# గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

### - సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి

**నాంపల్లి మార్చి 12 న్యూస్ (వార్త వేదిక సూర్యా):** మండలంలోని పస్నూరు గ్రామంలో ప్రజా పోరు బాటలో భాగంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం



మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి గారు పస్నూర్ గ్రామంలో గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామస్తులతో అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ పస్నూరు గ్రామంలో హై స్కూల్ పక్కనే ఉన్న ఎస్సీ కాలనీలో సిసి రోడ్లు నిర్మించి డ్రైనేజీ ఏర్పాట్లు చేయాలని గతంలో వర్షపు నీళ్ళు ఇంట్లోకి వస్తున్నాయి బురద చిత్తడిగా ఉండి దోమలు చేరేవి అని కాలనీవాసులు తెలియజేయడం జరిగిందని అన్నారు అధికారులు పరిశీలించి తక్షణమే సమస్యను పరిష్కరించా లన్నారు . అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు వృద్యాప పింఛన్లను అందించాలని ఆయన డిమాండ్ చేశారు సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మించి పారిశుధ్యం సక్రమంగా నిర్వహించాలని వారు కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో మండలంలో అన్ని గ్రామాలలో ప్రజా సమస్యలను గుర్తించి, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తుందని వారు తెలిపారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం మండల తాసిల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు కలెక్టరేట్ ముందు మహా ధర్నా నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. ఈ సిపిఎం మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, కొమ్ము ముఖేష్, అందుగుల రాములు, బిక్షమయ్య, పర్వతాలు, శ్రీను, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రశ్నించే గొంతులను నొక్కెస్తున్నది

### తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్

**నల్లగొండ టౌన్, మార్చి 12 (వార్తా వేదిక సూర్య):** హైదరాబాదులో తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ సర్పంచ్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని అడుగుతే అరెస్టులు, అసెంబ్లీ సమావేశాలు నిర్వహించుకోవాలంటే అర్ధరాత్రి సర్పంచుల ఇంటి ముందు పోలీస్ ప్రత్యక్షమై అరెస్టు చేసి పోలీస్ స్టేషనులకు తరలిస్తున్నారు.ఇది ప్రజా ప్రభుత్వం ఇది ప్రజా పాలన అంటున్న ఈ ప్రభుత్వం నిర్బంధాలతో,అణచివేతలతో, అక్రమాలతో ప్రభుత్వం పరిపాలన కొనసాగుతుంది, ప్రశ్నించే గొంతులను నొక్కిస్తున్న ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్న మా సర్పంచుల పెండింగ్ బిల్లు చెల్లించకపోవడం దుర్మార్గం, ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నికైన ప్రజాప్రతినిధులను గౌరవించకపోవడం, అవమానపరిచే విధంగా అరెస్టులు చేసి బంధించడం సరైనది కాదు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించి స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించి గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టాలని



కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, గుంటి మధుసూదన్ రెడ్డి, కేశ బోయిన మల్లయ్య, నెమలి సుభాష్ గౌడ్, మెడబోయిన గణేష్, పద్మా రెడ్డి, బీరప్ప రవి తదితరులు పాల్గొన్నారు

# అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో విద్యా రంగానికి 30% శాతం నిధులు కేటాయించాలి

- ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రామావత్ లక్ష్మణ్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు
- విడుదల కానీ స్కాలర్ షిప్ ఫీజు రియాంబర్స్ మెంట్ అంధకారంలో విద్యార్థుల భవిష్యత్తు, రాష్ట్రంలో స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి
- విద్యాశాఖ మంత్రిని కేటాయించాలి : ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రామావత్ లక్ష్మణ్ నాయక్

**దేవరకొండ మార్చి 12(వార్తా వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎస్.ఎఫ్.ఐ మండల కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రామావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో విద్యా రంగానికి 30% శాతం నిధులు కేటాయించాలి కోటి ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత



విద్య సంక్షోభంలో ఉందని ప్రజా ప్రభుత్వంలో విద్యార్థుల రోడ్లపాలైనారని ప్రభుత్వం పై విమర్శించారు. గత 10 యేండ్లు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు చదువులపై చిన్న చూపు చూపింది, ఇప్పటివరకు 8300,కోట్లు పెండింగ్ లో ఉన్నాయని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా పాలన అని చెప్పుకొని మేము అధికారంలో వస్తే వెంటనే స్కాలర్షిప్ ఫీజులు విడుదల, చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిందని కానీ ప్రభుత్వ అధికారంలో వచ్చి ఇన్ని నెలలు గడుస్తున్న విద్యార్థుల స్కాలర్షిప్ లు మంజూరు చేస్తామని కనీసం ప్రకటన చేసిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే విద్య శాఖ మంత్రిని కూడా ఇప్పటి వరకు నియమించ చలేదని అన్నారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి విద్యార్థుల ఫీజు రియాంబర్స్ మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. లేని యెడల ఎమ్మెల్యే ఎంపీ లను అడ్డుకుంటమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రంలో మందుబాబులకు అబ్కారీ శాఖకు మంత్రి వుంటాడు కానీ విద్యార్థులకు విద్యాశాఖకు మంత్రి లేకపోవడం అనేది విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర అని మండిపడ్డారు

ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల కమిటీ నాయకులూ జోనలగడ్డ చరణ్,రామావత్ శ్రీరామ్ సాయి రామ్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం ఆహారం అందజేయాలి

**- ఎస్టీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి జిల్లా, మార్చి 12(వార్తా వేదిక సూర్య):**
మెనూ ప్రకారం ఆహారం అందించాలని, నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం భువనగిరి ఎస్టీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారని అడిగి, విద్యార్థినిలు ఆనందం వ్యక్తం చేశారు. వంట గదిని శుభ్రంగా ఉంచుకోనని సూచించారు. వంట సామగ్రిని పరిశీలించారు. అదే విధంగా విద్యార్థులతో మమేకమై మాట్లాడి, వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించి, చక్కగా చదువుకొని ఉన్నత విలువలతో తమ లక్ష్యాలను సాధించాలని తెలిపారు. హాస్టల్‌లో కొన్ని పోటీ



పరీక్షల చదువుకోవడానికి విద్యార్థినిలకు సంబంధించిన పుస్తకాలు అందించారు. లైబ్రరీ నిర్వాహకులుగా చంద్రిక, నందిని, సోనీక నియమించిన విద్యార్థినిలు ఇంగ్లీష్ టు తెలుగు డిక్షనరీ 100 మంది విద్యార్థినిలకు కలెక్టర్ స్వయంగా అందజేశారు. ప్రతిరోజూ 5 వర్డ్స్ చదివి గుర్తు ఉంచుకోవాలని మళ్లీ వారం తరువాత వస్తానని క్విజ్



పోటీ నిర్వహిస్తానని తెలిపారు. జిల్లాలో ఏ హాస్టల్ లో అయినా మెనూ పాటించక పోయినా, నాణ్యమైన శుచికరమైన భోజనాని పెట్టక పోయినా సంబంధిత అధికారుల పై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.







# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 12(వార్తా వేదిక సూర్య):**
మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండి మహిళా సాధికారతకు తోడ్పడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు. బుధవారం రోజు కలెక్టరేట్ సమావేశం మందిరంలో స్త్రీ, శిశు సంక్షేమ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మహిళా దినోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు విద్య, ఉపాధి రంగాల్లో లింగ సమానత్వం, మహిళా సాధికారత, సాధించాలనీ, మహిళల హక్కులను కాపాడడం సామాజిక, సాంకేతిక రంగాల్లో పురోగతిని ప్రోత్సహించాలని, విద్య, ఉపాధి భద్రత వంటి రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ముందుంటారని, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక స్వావలంబన, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఒక మహిళ విజయవంతురాలు అయితే కుటుంబంతో పాటు సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని,
మహిళల మేధాశక్తి చాలా గొప్పదన్నారు. ఒక్కాపుడు మహిళలు కంటే ఇప్పుడు మహిళలు అన్ని రంగాలల్లో ముందు ఉంటున్నారన్నారు. మహిళా సంక్షేమం కోసం మహిళ స్త్రీ సంక్షేమ శాఖ ద్వారా అమలు అవుతున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగలన్నారు. మహిళా సంఘాల ద్వారా జిల్లాలోని మహిళలు ఆర్థికంగా ఎదగలన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆవేజ్ చిస్తీ మాట్లాడుతూ అమ్మను పూజించాలి, భార్యను గౌరవించాలి, అన్ని విధాలుగా మహిళలను అన్ని రంగాల్లో ముందుకు పోవాలన్నారు. మహిళలు కోటీశ్వరులు కావాలనే ఉద్దేశం మన ముఖ్యమంత్రి ది అని అందుకు ప్రభుత్వం మహిళల కొరకు అనేక సంక్షేమ పథకాలు ఇస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసాలు, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ప్రదర్శన, మహిళ ఉత్తమ ఉద్యోగులకు బహుమతుల ప్రధానం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో శోభ రాణి, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, సఖి కేంద్రం నిర్వాహకురాలు ప్రమీల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, జిల్లా పౌర సంబంధాల అధికారి అరుంధతి, జిల్లా ట్రెజరీ అధికారికి సంపూర్ణ, జిల్లా ఉపాధి కల్పనాధికారి సాహితీ, సీడీపీఓ లు.జ్యోత్స్న, శైలజ, స్వరాజ్యం, రమ, శశికళ, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది మహిళా సాధికారత టీమ్, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, సంబంధిత అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిశీలన

**రామన్నపేట, మార్చి 12(వార్తా వేదిక సూర్య):**
నీర్నెముల గ్రామంలో దీర్ఘకాలికంగా పేరుకుపోయిన ప్రజా సమస్యల్ని పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ సర్పంచ్ బోయిని ఆనంద్,మాజీ వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై గ్రామంలో నాయకులతో కలసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీర్నెముల– కొత్తగూడెం మీదుగా లక్ష్మాపురం వరకు మధ్యలో ఉన్న ఆసిఫ్ నహర్ కాల్వ పై నిర్మించిన (ఆలాద్రి) బ్రిడ్జి నిర్మాణం చేపట్టి బిటి రోడ్డు నిర్మాణం చేయాలి.

100 సంవత్సరాలకు పైబడి శిథిలావస్థకు చేరే దశలో ఉన్న ఆలాద్రి వంతెన వెడల్పు తక్కువగా ఉండడంమూలంగా చెరువు కింద ఉన్న పంట పొలాల రైతాంగం పొలాలు దున్నుకునేందుకు ట్రాక్టర్లు వీల్స్ వేసుకొని వెళ్లే పరిస్థితి లేదు. అలాగే వరి కోసే సమయంలో వరి కోత మిషన్లు వెళ్లడానికి అనువుగా లేనందున చుట్టూ మూడు, నాలుగు కిలోమీటర్లు తిరిగి రైతుల పొలాల్లోకి వరి కోత మిషన్లు వస్తున్నాయి. దీనివలన వరి కోత మిషన్ల



యాజమానులు రైతుల వద్ద అధిక డబ్బులు వసూలు చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించాలి.

నీర్నెముల నుండి కొత్తగూడెం మీదుగా లక్ష్మాపురం వరకు ప్రజల సౌకర్యార్థం బీ.టీ రోడ్డు నిర్మాణం చేయాలి.గ్రామంలో చదువుకున్న యువతీ యువకులు,నిరుద్యోగ యువత కోసం గ్రామంలో నిరుపయోగంగా ఉన్న పాత పాఠశాల భవనంలో ప్రభుత్వం నిధులు కేటాయించి గ్రంథాలయం నిర్మించాలి. గ్రామానికి వచ్చే రోడ్డు పక్కనే ప్రమాధాకరంగా ఉన్న కుమ్మరి కుంటకు ప్రమాదం జరగకుండా గోడను నిర్మించాలి. ముఖ్యమైన వేములకొండ పుణ్య క్షేత్రం కాబట్టి నిత్యం వందలాది వాహనాలు వెళుతుంటాయి. అదే విదంగా గ్రామం నుండి దుబ్బాక మార్గంలో అసిఫ్ నహర్ కాల్వపై ఉన్న వంతెన వెడల్పు లేకపోవడంతో రైతులు పది కి. మీ వెళ్లాల్సి వస్తుంది. కావున నూతన వంతెన నిర్మించాలి అన్నారు.

గ్రామంలో పంచాయతీ పాలకవర్గం లేనందున పారిశుధ్యం, ప్రజా పాలన అటకెక్కిందన్నారు. వెంటనే నీర్నెంల గ్రామాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి సమస్యలు పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సిపిఎం శాఖ కార్యదర్శి నాగటి అంజయ్య, మాజీ కార్యదర్శి బండ జగన్మోహన్ రెడ్డి, నాయకులునెమనంది లింగయ్య, నాగటి మహేష్, బోయిని మల్లేష్, వల్లే వెంకట్ రెడ్డి, బెల్లం సత్తయ్య, దాసరి నరసింహ,బోయిని రామచంద్రం, ఏశబోయిన రామచంద్రం,ఆవుల మల్లేష్, సుర్వి ఎల్లయ్య, అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల చైతన్యానికే స్వయం పరిపాలన

**చిట్యాల, మార్చి 12(వార్తా వేదిక సూర్య):**
విద్యార్థులను చైతన్యవంతులను చేసేందుకే స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆపాఠశాల డైరెక్టర్ బొడిగె రవీందర్, ప్రిన్సిపాల్ బొడిగె విజయ్ కుమార్ పేర్కొన్నారు. చిట్యాల మండలం, చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని విద్యార్థులు బుధవారం ఉత్సాహంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఒకరోజు అధికారులు, రాజకీయ నాయకులు, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులుగా తమ పాత్రను చక్కగా పోషించి మెప్పించారు. ప్రిన్సిపాల్ గా కొండ విన్ని, వైస్ ప్రిన్సిపాల్ గా బోగ ఆనంది, జిల్లా పాలనాధికారిగా మెట్టు వర్షిత, విద్యాశాఖ మంత్రిగా రుద్రారపు శివసాయి, జడ్పీ చైర్మన్ గా కొండ విశ్వసాయి, జిల్లా విద్యాధికారిగా ఆకుల శ్రీనాథ్, జిల్లా ఉప విద్యాధికారిగా ఆవుల మత్స్యగిరి, మండల విద్యాధికారిగా మెట్టు యశ్వంత్ తమ విధులను నిర్వర్తించి పాఠశాల, తరగతుల నిర్వహణను పర్యవేక్షించారు. తమకు చదువు చెప్పిన టీచర్ల ముందే ఉపాధ్యాయ అవతారం ఎత్తారు. ఉపాధ్యాయులు వారిలోని ప్రతిభ నైపుణ్యాలను, వెలికి తీశారు. రాజకీయ నేతల పాత్రలో ఉన్న విద్యార్థులు ప్రత్యేక వాహనాలలో పాఠశాలకు చేరుకున్నారు. విద్యారంగ సమస్యలపై విద్యార్థులు ఆ శాఖ మంత్రిని అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా అపాఠశాల డైరెక్టర్ బొడిగె రవీందర్, ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో మనోవికాసానికి, నాయకత్వ లక్షణాలు పెంపొందడానికి ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం పెద్దబాలశిక్ష పుస్తకాలు, నిఘంటువులను బహుమతులుగా అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి,



రుద్రారపు లావణ్య, ఈరమల్ల లూసిక, మునుకుంట్ల వేణు, మునుకుంట్ల స్వాతి, బెల్లంకొండ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ హయాంలో మంజూరైన నిధులతో
# అభివృద్ధి పనులు చేస్తూ .. తమపై విమర్శలా...?

**- మాజీ ఎమ్మెల్యే గాధరి కిషోర్ కుమార్**


**మోత్కూరు, మార్చి 12(వార్తా వేదిక సూర్య):**
తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాధరి కిషోర్ కుమార్ మంజూరైన నిధులతో అభివృద్ధి నిధులతో పనులు చేస్తూ తమపై విమర్శలు చేయడమెంటని మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కొనతం యాకుబ్ రెడ్డి, బి.ఆర్.ఎస్.మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీనివాస్, సర్పంచ్ ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి రాంపాక నాగయ్య అన్నారు. బుధవారం నాడు మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ అంభేత్కర్ చౌరస్తా నుండి కొత్త బస్టాండ్ వరకు 50 ఫీట్ల రోడ్డు ప్రతిపాధిస్తే దానిని వ్యాపారుస్తుల కోసం 40 ఫీట్ల రోడ్డు కుదించామన్నారు.,ఈ 40 ఫీట్ల రోడ్డు కూడా అధికార పార్టీ నాయకుల వద్ద 30 ఫీట్లు ఎందుకు తీశారో సమాధానం చెప్పాలన్నారు. ఈ సమావేశంలో రైతు బంధు మాజీ అధ్యక్షుడు కొండ సోంమల్లు బి.ఆర్.ఎస్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేశం, మున్సిపాలిటీ దాచారం మాజీ సర్పంచ్ వస్త్రాద్, నాయకులు కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి, నేర్లకంటి మత్స్య గిరి, విద్యాసాగర్, శోభన్ బాబు, కూరేళ్ల రమేష్, చుక్క ఆశోక్, పొన్నెబోయిన మత్స్య గిరి వ, దాసరి సురేష్, శివ తదితరులు పాల్గొన్నారు.






# మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు

**వలిగొండ, మార్చి 12(వార్తా వేదిక సూర్య):**
ప్రభుత్వం సర్పంచులకు బకాయి పడ్డ పెండింగ్ బిల్లులు ప్రభుత్వం ఏర్పాటై 15 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు చెల్లించలేదని సర్పంచులు పనులు చేసి అప్పుల పాలయ్యారని సర్పంచుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండలం నుడి అసంబ్లీ ముట్టడికి వెళుతున్నారని స్థానిక పోలీసులు బుధవారం సర్పంచులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి అనంతరం స్వంత పూచి కత్తుపై విడుదల చేశారు. అరెస్ట్ ఐన వారిలో కీసరి రాం రెడ్డి, ఏనుగు అంజి రెడ్డి, మీసాల శేఖర్ తదితరులు ఉన్నారు.




# ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

**వలిగొండ, మార్చి 12(వార్తా వేదిక సూర్య):**
మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులే అధికారులుగా, ఉపాధ్యాయులై తమతో చదివే తోటి విద్యార్థులకు పాఠాలు చెప్పి స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. స్వపరిపాలన దినోత్సవంలో ప్రతిభ కనపర్చిన



విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాలలో ఇటీవల బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆలకుంట్ల శ్రీనివాస్, పాఠశాల చైర్మన్ గోవిందమ్మ, ఉపాధ్యాయులు మునగపాటి వరమ్మ, మామిడి కవిత, డెక్కెం విజయలక్ష్మి, ప్రశాంతి, ఉషా, కనకమ్మ పాల్గొన్నారు.

## ఐద్వా పోరాటాల ఫలితంగా
# మహిళా చట్టాలు

**వలిగొండ, మార్చి 12(వార్తా వేదిక సూర్య):**
ఐద్వా పోరాటాల ఫలితంగా అనేక మహిళ చట్టాలను సాధించుకోవడం జరిగిందని ఐద్వా మండల అధ్యక్షురాలు కర్నాటి మత్స్యారాణి అన్నారు.బుధవారం మండల కేంద్రంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణ కేంద్రంలో జెండావిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 1981 లో ప్రజాస్వామ్యం,సమానత్వం, స్త్రీ విముక్తి లక్ష్యంతో ఏర్పడిందని నాటి నుండి నేటి వరకు 44 సంవత్సరాలుగా అనేక పోరాటాలను నిర్వహించిందని, ఆ పోరాటాల ద్వారా స్త్రీలకు సమాన హక్కులు, విద్య తోపాటు ఆస్తి హక్కు, బాల్య వివాహాల



నిషేదం, వరకట్న వేధింపుల నిరోధకానికి ఐపీసీ 498 సెక్షన్ అనేక పోరాటాలు సాధించామని అన్నారు.నేటికీ మహిళలు పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులకు గురవుతున్నారని, మహిళలపై దాడులు, దౌర్జన్యాలు కొనసాగుతూనే ఉన్నాయని, ఎన్ని చట్టాలు వచ్చినా అవి సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదని, మహిళా హక్కుల పోరాటాల ద్వారానే సాధించుకోవడం జరుగుతుందని, మహిళలందరూ పోరాటాల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శీలం ఇందిర, గరుదాసు నర్మదా, దుబ్బ లత, వేముల లలిత, కూర మంగమ్మ, నాగలక్ష్మి, పద్మ, రజిత, నీరజ తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో ఉద్యోగులు
ఏవరైనా రిటైర్డ్ అవుతున్నారా ! అయితే వారికి మీరు
శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా
మా వార్త వేదిక సూర్య దినపత్రిక
ద్వారా తెలియజేయగలరు.
పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183







## విద్యార్థులు దంతాలను శుభ్ర పర్చుకోవాలి

### రెడ్ క్రాస్ జిల్లా చైర్మెన్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

మోత్కూరు,మార్చి 12(వార్తా వేదిక సూర్య):
విద్యార్థులు చిరు పదార్ధాలను. తినడం వల్ల దంతాలు పుచ్చుపోవడంతో పాటు ఆరోగ్య సమస్యలు ఏర్పడుతాయని రెడ్డ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మెన్ గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. బుధవారం నాడు మోత్కూరులో సెక్రెడ్ హార్ట్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దంతాల సమస్యలపై నార్కట్ పల్లి కామినేని ఆసుపత్రి వైద్యులచే అవగాహన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలలో ప్రధానంగా దంతాలతోనే ప్రమాదం ఉంటుందని వాటిని చిన్నతనం నుంచే అర్టికట్టాలంటే బయటి వస్తువులు (చాక్లెట్, బిస్కెట్స్ ,చిప్స్) తినవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.తానయ్య డాక్టర్లు బృందం పాల్గొన్నారు.

## మద్దూరు కమీషనర్‌గా శ్రీకాంత్ బాధ్యతలు స్వీకరణ

మోత్కూరు, మార్చి 12(వార్తా వేదిక సూర్య):



మోత్కూరు మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ గా గత 4 ఏళ్ల క్రితం చెన్మిల శ్రీకాంత్ బాధ్యతలు చేపట్టారు ఆయన బాధ్యతలు నాటికి అప్పటి మున్సిపల్ కమిషనర్ షేక్ మహ్మద్ ఉన్నారు. 3 ఏళ్ళ క్రితం ఇక్కడున్నా కమీషనర్ షేక్ మహ్మద్ బదిలీపై ఇతర ప్రాంతానికి వెళ్లారు.ఆయన స్థానంలో మేనేజర్ ఉన్నా శ్రీకాంత్ ఇంచార్జి కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. 3 ఏళ్ల పాటు ఇంఛార్జి కమీషనర్ చేసి,మోత్కూరు పట్టణాభివృద్ధి కి నిరంతరం కృషి చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలో ఇంచార్జిలు ఉన్న కమీషనర్లను చోట స్థానంలో రెగ్యులర్ కమీషనర్లను నియమించింది.ఈ క్రమంగా ఇంచార్జి కమీషనర్ కొనసాగిన శ్రీకాంత్ తిరిగి మేనేజర్ స్థానంలో వెళ్లారు .బుధవారం నాడు శ్రీకాంత్‌కు పదోన్నతిపై నారాయణపేట జిల్లా మద్దూరు కమీషనర్‌గా వెళ్లి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ "వార్త వేదిక సూర్య ప్రతినిధి"తో మాట్లాడుతూ తాను ఎక్కడున్నా ఆయా ప్రాంతాలలో ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కోసం కృషి చేస్తానని అన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు పాల్గొనాలని ఎం.ఎల్. ఏ కు ఆహ్వానం

మోత్కూరు, మార్చి 12(వార్తా వేదిక సూర్య):
ఈనెల 13 నుంచి 21 వరకు శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ కు ఆ ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం నాడు




హైదరాబాద్ ఎమ్మెల్యే నివాసంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు బుర్ర యాదయ్య, సభ్యులు బయ్యని రాజు,, ఉయ్యాల అంజయ్య, బండారు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు ముస్తాబు

మోత్కూరు, మార్చి 12(వార్తా వేదిక సూర్య):
మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఈ నెల 13 నుంచి 21 వరకు బ్రహ్మోత్సవాలకు ఆలయ ప్రాంగణం రంగు, రంగులతో అక్షరణగా ముస్తాబుగా తయారైంది. ప్రతి ఏడాది కన్నుల పండుగ ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ 13 రాత్రి




తెల్లవారుజామున స్వామివారి కల్యాణోత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు తెలిపారు.ఈ బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన.కోరారు.



## తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు చేపట్టాలి

భూదాన్ పోచంపల్లి, మార్చి 12(వార్తా వేదిక సూర్య):
గ్రామాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో త్రాగు నీటి సమస్య, ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ పథకం, ఎల్‌ఆర్ఎస్, త్రాగునీటి లభ్యతపై గ్రామపంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అసిస్టెంట్ ఇంజనీర్లు లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవిలో మూడు నెలల పాటు ప్రజలకు త్రాగు నీ రు రైతులకు సాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. తాగునీటి సమస్య ఉన్న గ్రామాల్లో వ్యవసాయ బో ర్లను అద్దెకు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో సమస్యలు తలెత్తితే ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రమణి, ఎంపీడీవో రాపర్తి భాస్కర్ గౌడ్, ఇంచార్జ తాసిల్దార్ నాగేశ్వరరావు, ఎంఈఓ ప్రభాకర్ , ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఈ ఈ దీన్ దయాల్, పి ఆర్ ఏ ఈ లింగయ్య, ఆర్ ఐ లు వెంకటరెడ్డి, నరసింహారెడ్డి , అసిస్టెంట్ ఇంజనీర్లు పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల పట్ల వేధింపులు అరికట్టాలి

తుర్కపల్లి,మార్చి 12(వార్తా వేదిక సూర్య):
తుర్కపల్లి మండల కేంద్రంలో (ఐద్వా) అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఏర్పడి 44 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా బుధవారం జెండా ఆవిష్కరణ మహిళ సంగం మండల కార్యదర్శి ఆవుల కలమ్మ ఎగరవేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ 1981 మార్చి 12న జాతీయస్థా యి ఏర్పాటు చేయబడింది ప్రజాస్వామ్యం సమానత్వం శ్రీ విముక్తి అనే లక్ష్యాలతో ముందుకు సాగుతుంది నాటి నుండి నేటి వరకు నేటి వరకు మహిళ సమాన హక్కులు శ్రీవిద్య బాల్య వివాహాలు నిషేధం ఆస్తి హక్కు వరకట్న వేధింపులు గృహహింస నిరోధక చట్టం నిర్భయ చట్టం స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ తదితర హక్కుల కోసం పోరాటం చేసిందని అన్నారు మహిళలకు స్థానిక సంస్థల్లో మాత్రమే 50 శాతం రిజర్వేషన్ అమలు జరుగుతున్నాయి కానీ చట్టసభల్లో 33% మాత్రమే రిజర్వేషన్ అమలు జరుగుతున్నాయి అన్నారు మహిళల పట్ల వేధింపులను అరికట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు విజయలక్ష్మి భూక్య లక్ష్మి పోచమ్మ అనిత సుమలత తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాసేవకై స్ట్రెంత్ ఫౌండేషన్ నిర్మాణం

### స్ట్రెంత్ ఫౌండేషన్ ఫౌండర్ & చైర్మన్ యర్ర నరేష్

రామన్నపేట, మార్చి 12(వార్తా వేదిక సూర్య):
ప్రజాసేవకై స్ట్రెంత్ ఫౌండేషన్‌ను నిర్మితమైందని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు యర్ర నరేష్ అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో యూసుఫ్‌గూడా ఫస్ట్ బెటాలియన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ నోముల నర్సయ్య కార్యాలయం లో స్ట్రెంత్ ఫౌండేషన్ పోస్టర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా స్ట్రెంత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు యర్ర నరేష్ మాట్లాడుతూ నిస్సహాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు సేవ చేయాలన్న తపనతో స్ట్రెంత్ ఫౌండేషన్ ని స్థాపించడం జరిగిందన్నారు. సేవ చేయడానికి తమ సంస్థ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందన్నారు. శోభనాద్రిపురం చుట్టు పక్కల ప్రాంతంలోని విద్యార్థులకు, నిరుపేదలకు అన్ని విధాలుగా అండగా నిలవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

విద్యార్థులు కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని ఉన్నత




శిఖరాలకు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్ట్రెంత్ ఫౌండేషన్ జాయింట్ సెక్రెటరీ జంగిలి నాగరాజు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆంజనేయ స్వామి దేవస్థాన కమిటీ నూతన కమిటీ ఎన్నిక

మోత్కూరు, మార్చి 12 ( వార్త వేదిక సూర్య):
మోత్కూరు మండల పాటిమట్ల గ్రామంలో ఆంజనేయ స్వామి దేవస్థాన క్షమిటి నూతన కమిటీ ఆ గ్రమ పెద్ద మనుషులు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బండ విజయ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు గా గిరగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కురిమేటి యాదయ్య ( ఎన్ జి.ఓ) కోశాధికారిగా రాచకొండ బాలరాజు సహాయ కార్యదర్శిగా దండబోయిన మధు కమిటీ సభ్యులుగా దొంద సత్యనారాయణ, బండ వెంకట్ రెడ్డి, బూడిద ప్రవీణ్, రచ్చ సంజీవ రెడ్డి, గుండా రాములు, దొంద వెంకన్న, ఏల్లు నరేందర్ రెడ్డి, వాటం మహేందర్, గనగాని యాదగిరి, కురిమేటి యాదయ్య ( మెస్త్రీ) ఏక గ్రీవంగా ఎన్నికైనట్లు నూతన కమిటీ విజయ్ రెడ్డి బుధవారం విలేకరులకు తెలిపారు.

అదే విధంగా బుజిలాపూరం వెళ్లే దారిలో గుట్ట పై ఉన్న జల రామలింగేశ్వర స్వామి దేవాలయనికి పునర్నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు విజయ్ రెడ్డి తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

### ముఖ్యఅతిథిగా వచ్చిన నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి

దేవరకొండ మార్చి 12 (వార్త వేదిక సూర్య):
ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 లతో పాటు అన్ని రకాల ఉద్యోగ పరీక్ష ఫలితాలను నిలుపుదల చేయాలి
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు పోలేని యాదయ్య మాదిగ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు చట్టం వచ్చేంతవరకు ఎలాంటి పరీక్ష ఫలితాలను విడుదల చేయొద్దని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు గౌరవ శ్రీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మారేపాక గిరి మాదిగ ప్రధాన కార్యదర్శి గాదపాక కోటేష్ మాదిగ ఎమ్మార్పీఎస్



మండల సీనియర్ నాయకులు దున్న ఈదయ్య మాదిగ మామిడి పెద్దలు మాదిగ కేతపల్లి నవీను మాదిగ బుష్పాక రమేష్ మాదిగ నల్ల యాదయ్య మాదిగ గాదెపాక శంకరు మాదిగ పోలేని విజయ్ మామిడి పరుశుతదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కాంగ్రెస్ నాయకుడి జన్మదిన వేడుకలు

చిట్యాల,మార్చి 12(వార్తా వేదిక సూర్య): కాంగ్రెస్ పార్టీ నాయకులు, చిట్యాల మండలం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాంటం వెంకటేశం జన్మదిన వేడుకలు వెలిమినేడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొని శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అంతటి వెంకటేష్, దేశబోయిన మల్లేష్, అంశాల శ్రవణ్ కుమార్, గోలి నరేష్, గోలి సురేష్, బైకాని స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష పుష్పార్చన

భూదాన్ పోచంపల్లి, మార్చి 12(వార్తా వేదిక సూర్య): పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం దేవాలయంలో లక్ష పుష్పార్చన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. మార్కండేశ్వర స్వామి దేవాలయం నుండి లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం వరకు పూలను తీసుకొచ్చి స్వామివారికి సమర్పించారు . ఈ సందర్భంగా స్వామివారికి లక్ష పుష్పార్చన, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తడక గౌరీ శంకర్, దేవాలయ చైర్మన్ అంకం వినోద్, ధర్మకర్తలు మోటే మహేష్, చేరాల సుధీర్, ఏశాల మురళి, కూరపాటి బాబు, నాగయ్య, సుభాష్, బాలాజీ,ముత్యాలు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మోత్కూరు మార్చి 12 ( వార్త వేదిక సూర్య): మోత్కూరు పట్టణానికి చెందిన నల్ల రవి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. బుధవారం నాడు లైట్ వెహికిల్స్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు 7000 .రూ.. అందించారు. మానవతా విలువలు తగ్గి పోతున్న నేటి



రోజుల్లో పేదరికం లో మగ్గిపోతున్న రవి కుటుంబానికి ఆర్థిక సహాయం అంధించమని ఆ యూనియన్ నాయకులు తెలిపారు.తమ కుటుంబాన్ని అదుకుంటున్న దాతలందరికీ ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ నాయకులు బోడ బాబురావు , మెంట సురేష్, కోమటి అనిల్, బాబర్ ఎడ్ల రాము తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

### - బా.జ.పా డిమాండ్

మోత్కూరు, మార్చి 12(వార్తా వేదిక సూర్య): రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఎన్నిక సంస్థలు ఎన్నికలు వెంటనే నిర్వహించాలని భా.జ.పా జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు మోత్కూరు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. గ్రామాలలో సర్పంచులు,,ఎంపీటీసీలు పదవీకాలం ముగిసి ఏడాది దాటిన నేటికి ఎన్నికల నిర్వహించకపోవడం వల్ల గ్రామాలలో అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు.దేశంలో ఏ ఎన్నికలు జరిగిన వెంటనే 6నెలల లోపు ఎన్నికలు నిర్వహించాలని ఎన్నిక సంఘం నిబంధన పక్కకు పెట్టి తుంగలో కులగణన చేస్తున్నామని దొంగ



రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తే వారికి సమస్యలు తెలియ రావడం లేదన్నారు. పల్లెలలో అనేక సమస్యలు ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నిధులు లేక అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో బా.జ.పా.జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, గౌరు శ్రీనివాస్ గుప్తా, మండల అధ్యక్షుడు గుదే మధుసూదన్ యాదవ్, పట్టణ మాజీ అధ్యక్షుడు పోచం సోమయ్య తదితరులు పాల్గొన్నారు.




# సత్యనారాయణ కృషిని యువత ఆదర్శంగా తీసుకోవాలి

## అడవిని సృష్టించిన సత్యనారాయణకు అభినందనలు




**నల్లగొండ జిల్లా బ్యూరో (వార్త వేదిక సూర్య):** నల్లగొండ జిల్లాకు పట్టిన ఫ్లోరైడ్ సమస్యపై పోరాటాలు జరిపి ప్రకృతిని కాపాడటానికి సొంత భూమిలో అడవిలో సృష్టించిన మహా మనిషి దుశ్చర్ల సత్యనారాయణ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు అన్నారు. అడవిని సృష్టించిన మనిషి, నీటి కోసం గల్లి నుంచి ఢిల్లీ వరకు పెద్ద ఎత్తున ఉద్యమం చేసి ఫ్లోరైడ్ బాధిత నల్గొండ జిల్లా వాసులకు తాగు, సాగు నీటిని అందించిన జలసాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దుశ్చర్ల సత్యనారాయణ జన్మదినోత్సవం సందర్భంగా సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డా.బొమ్మర బోయిన కేశవులు బుధవారం ఆయనను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సూర్యాపేట జిల్లా రాఘవపురం గ్రామంలోని దుశర్ల సత్యనారాయణ అటవీ వనంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అంద చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ చేసిన నీటి పోరాటాలను, జలసాదన ఉద్యమాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన నాయకత్వంలో సాగిన ఉద్యమం తో కరువు జిల్లా అయిన నల్గొండ జిల్లాలో కొంత మేర నేటి సమస్య తీరిందని, ఫ్లోరైడ్ ప్రభావం తగ్గిందని తెలిపారు. 72 సంవత్సరాల వయసు లోనూ చురుకుగా సామాజిక అంశాలపై, పెద ప్రజల సమస్యలపై ప్రభుత్వాలు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఆయన తనకు వున్న వ్యవసాయ భూమిలో అడవిని పెంచి పర్యావరణాన్ని కాపాడుతున్నారని చెప్పారు.

దుశ్యర్ల సత్యనారాయణను ఆదర్శంగా తీసుకుని నేటి యువత విరివిగా మొక్కలు నాటి వృక్షాలుగా పెంచాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం దష్యర్ల సత్యనారాయణ జీవితాన్ని, ఉద్యమ నేపథ్యాన్ని, ఆయన సృష్టించిన అడవిని పాఠ్యాంశాలలో చేర్చాలని కోరారు. ఈ సందర్భంగా సత్యనారాయణ ఆయురారోగ్యాలతో, వంద సంవత్సరాలకు పైగా ఉత్సాహంగా, ఉల్లాసంగా జీవించేలా భగవంతుడు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, మోతే ఎస్ఐ యాదవెందర్ రెడ్డి సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ సూర్యాపేట జిల్లా కన్వీనర్ అర్వపల్లి ఉపేందర్, సీనియర్ సిటిజన్ పిచ్చమ్మ, నోముల శంకర్, క్రాంతి, సింగరి శివకుమార్, అన్వేష్, రాజ్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.



## నకిరేకల్ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు చిలుకూరికి సన్మానం

**నల్లగొండ జిల్లా బ్యూరో, (వార్త వేదిక సూర్య):** నకిరేల్ చేనేత సహకార సంఘం అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా చిలుకూరి లక్ష్మి నరసయ్య కి శాలువా కప్పి సన్మానం చేసిన తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి యాతాకుల అంజయ్య శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ పట్టణం అధ్యక్షులు పసుపు లేటి క్రృష్ణా రెడ్డి నకిరేకల్ మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి సతీష్ కుమార్ తదితరులు సన్మానం చేసినారు.

## అంగరంగ వైభవంగా శ్రీ చలిదోన లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం...

**నాంపల్లి మార్చ్12 న్యూస్ ( వార్త వేదిక సూర్యా):** మండలంలోని తుంగపాడు గ్రామ పంచాయతీ పరిధిలో గల కొండపై వెలసిన శ్రీ చలిదోన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా భక్తులు భక్తిశ్రద్ధలతో రథోత్సవాన్ని నిర్వహించారు. ఈ నెల 9 నుంచి బ్రహ్మోత్సవాలు 13 వరకు నిర్వహించనున్నారు. బుధవారం రథోత్సవాన్ని డబ్బు చప్పుళ్ళు, కోలాటాల మధ్య స్వామి వారి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూలతో అలంకరించి. స్వామి వారి రథానిలాగడానికి గౌరారం , తుంగఫాడ్, లింగోటం మల్లపు రాజు పల్లి గ్రామాల యువకులతో పాటు పలు గ్రామాలకు చెందిన యువకులు ఉత్సాహంగా ఈ రథోత్సవంలో పాల్గొన్నారు. ఏడాదికి ఒక్కసారి జరిగే ఈ



బ్రహ్మోత్సవాలలో హైదరాబాద్, మహబూబ్నగర్ ,రంగారెడ్డి జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి జెల్లపల్లి జయరామయ్య, ఉత్తమ కమిటీ చైర్మన్ వట్టి కోటి రవి, కొమ్ము బిక్షం దండిగా నరసింహ, కడారి శ్రీశైలం యాదవ్, నేతల కొండల్, ముమ్మడి కృష్ణారెడ్డి, వట్టికోటి నరేష్, మేకల దేవేందర్, చిలుకూరి బిక్షం, అధిక సంఖ్యలో పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు

## చారకొండ వారి వివాహ వేడుకకు హాజరైన కేతావత్ బీల్యా నాయక్

**దేవరకొండ మార్చి 12(వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ మెంబర్ చారకొండ వెంకటేష్ సోదరుడు ఆంజనేయులు నిర్మల గార్ల వివాహం కల్వకుర్తి పట్టణంలోని కేసిఆర్ కన్వెన్షన్ హాల్ లో



జరుగగా అట్టి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్,జగన్ లాల్ నాయక్,చందు నాయక్, కిరణ్ నాయక్,హరి నాయక్, జైపాల్ నాయక్, నాగార్జున, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## నాంపల్లి ఎంపీడీవోగా పీవీఎస్ఆర్కే శర్మ

**నాంపల్లి మార్చి 12 న్యూస్ (వార్త వేదిక సూర్యా):**
నాంపల్లి ఎంపీడీవోగా పల్లి వెంకట శ్రీ రామకృష్ణ శర్మ బుదవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం నాంపల్లి ఎంపీడీవో గా పనిచేస్తున్న స్వర్ణ మేరి కుమారి సిద్ధిపేట జిల్లాకు బదిలీ కాగా సిద్దిపేట జిల్లా ములుగు మండలం ఎంపీడీవో గా పనిచేస్తున్న ఈయన బదిలీపై నాంపల్లి మండలానికి వచ్చారు. ఈ సందర్బంగా పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఆహ్వానం పలికి శాలువాతో సన్మానించారు.










# చదువే లక్ష్యంగా ఎంచుకుంటే గమ్యం చేరవచ్చు

- బెట్టింగులు, మాదకద్రవ్యాలు, చెడు వ్యసనాలకు విద్యార్థి దశ నుంచే దూరంగా ఉండాలి,
- వాటిని నియంత్రించడంలో విద్యార్థుల పాత్ర కీలకం
- విద్యార్థులు భావితరాలకు ఆదర్శంగా నిలవాలి
- డిఎస్పి శివరాం రెడ్డి

**నల్లగొండ టౌన్, మార్చి 12 (వార్తా వేదిక సూర్య):** నల్లగొండ మండలం పరిధిలోని దోమలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు సత్ప్ర ప్రవర్తన కలిగి చెడును తుంచేసి మంచి మార్గం వైపు పయనించాలని, విద్యార్థులు భావితరాలకు ఆదర్శంగా నిలవాలని ఆయన అన్నారు.నేటి ప్రపంచంలో అనేక మాయాజాలం ఆన్లైన్ పేరుతో బెట్టింగ్ల పేరుతో మోసం చేస్తూ, సమాజాన్ని పక్కతోవ పట్టించే కేటుగాళ్లు మొదలయ్యారని, అలాంటి బెట్టింగులు, మాదకద్రవ్యాలకు, చెడు వ్యసనాలకు విద్యార్థి దశ నుంచి దూరంగా ఉంటూ, వాటిని నియంత్రించడంలో కూడా విద్యార్థుల పాత్ర కీలకంగా ఉండాలని, చదివే లక్ష్యంగా ఎంచుకుంటే గమ్యం చేరవచ్చని విద్యార్థులకు ఆయన సూచించారు. పి ఆర్ ఆర్ ఫౌండేషన్ 2021 నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం రాష్ట్ర స్థాయి విషయ నిపుణులచే రూపొందించబడిన మెటీరియల్ విద్యార్థులకు అందించడం సంతోషకరమని, పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు ఈ సంవత్సరం 3000 మంది విద్యార్థులకు ఇంగ్లీష్ మ్యాథమెటిక్స్ సైన్స్ సబ్జెక్టులతో నల్లగొండ, రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్,మహబూబ్నగర్ జిల్లాలలో 50 పాఠశాలలో విద్యాభివృద్ధికి విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని,ఈ సమాజంలో ఎవరిది వారు చూసుకొని కోట్ల రూపాయలు ఎలా సంపాదించాలి అనే పరుగు పందెం లో ఎవరు ఎటు పోతే నాకేంటి అనుకునే తరుణంలో, జీవితంలో నేను విద్యార్థుల విజ్ఞానం కోసం ఏదో చేయాలని, తనకు ఎలాంటి ఉద్యోగం లేకుండా ఆస్తిపాస్తులు లేకున్నా ఒక ఆశయంతో ఇలాంటి కార్యక్రమాలు చేయడం, విద్యతో పాటు సామాజికపరమైన అంశాల పైన ఆట,పాటల ద్వారా సమాజాన్ని చైతన్య పరచడం పాండురంగారావు ఆశయమని ఇలాంటి వారు అరుదుగా ఉంటారు పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు భవిష్యత్తులో నిర్వహించే కార్యక్రమాలకు మా వంతు పూర్తి ప్రోత్సాహం ఉంటుందని, విద్యార్థులు ఈ మెటీరియల్ సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు,గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించి, ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం డిఎస్పి శివరాం రెడ్డి, ఎస్సై సైదా బాబు, పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు చేతుల మీదుగా విద్యార్థులకు లాస్ట్ మినిట్ రివిజన్ మెటీరియల్ పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో రూలర్ ఎస్ఐ సైదా బాబు ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్ము శ్రీనివాస్ కిరణ్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాదేమో అనే

# మనోవేదనతో వెంకటేశం మృతి



**నల్లగొండ/ వార్తా వేదిక సూర్య:** నల్గొండ పట్టణంలోని 15వ వార్డు చర్లపల్లి కి చెందిన లాటరీలో ఎంపికైన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు దేవులపల్లి లక్ష్మి భర్త వెంకటేశం ఇల్లు రాదేమో అనే మనోవేదనతో రాత్రి గుండె నొప్పితో మరణించడం జరిగింది. దేవులపల్లి వెంకటేశం కుటుంబ సభ్యులు పదో తారీకు నాడు ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర జరిగిన ధర్నాలో పాల్గొన్నారు. 2023లో ఇతనికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు అయింది ఇతను ప్రస్తుతం ఇల్లు లేక తన కూతురి ఇంట్లో భార్యాభర్తలు నివాసం ఉంటున్నారు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వస్తదా రాదా అని మనోవేదనతో. మంగళవారం రాత్రి 1:30 గంటల సమయం ఛాతి లో నొప్పి లేస్తుందని కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రి తీసుకెళ్లిన అర్ధగంటలో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు యం డి సలీమ్, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల పోరాట సాదన కమిటీ కన్వీనర్ అవుట రవీందర్ చర్లపల్లి కి వెళ్లి వాళ్ళ కుటుంబ సభ్యులు పరామర్శించి వెంకటేశం పార్థివ దేహానికి పూలమాల వేసే శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం తెలియజేస్తూ వాళ్లకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు స్వాధీనపరచకపోవడంతో అనేకమంది తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు ప్రభుత్వం వెంటనే లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇచ్చి స్వాధీన పరచి ఇలాంటి మరణాలు జరగకుండా చూడాలని కోరారు.

కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు పీన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, డబుల్ బెడ్ రూమ్ సాధన కమిటీ సభ్యులు గంజి రాజేష్. కుమారుడు ఉపేందర్,భార్య లక్ష్మీ పిష్క శ్యామ్, గంజి రమేష్ తదితరులు.పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా పోరుబాట

**గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి**

**ముసి కూడి కాలువల ద్వారా సాగునీటిని ఆయకట్టు చివరి వరకు నీరు అందించి ఎండుతున్న పంటలను రక్షించాలి**

**సిపిఎం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి**



**నల్లగొండ టౌన్, మార్చి 12 (వార్తా వేదిక సూర్య):** మూసి కూడి కాలువల ద్వారా ఆయకట్ట చివరి వరకు నీరు అందించి ఎండిపోతున్న పంటలను రక్షించాలని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని. గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం తిప్పర్తి మండలంలోని మామిడాల, గోదారిగూడెం, ఎల్లమ్మ గూడెం, యపలగూడెం, ఆరెగూడెం గ్రామాలలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమంలో ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తిప్పర్తి ,నకరేకల్ రోడ్డు నుండి మామిడాల మీదుగా మడ్గులపల్లి వరకు వేస్తున్న రోడ్డు వెడల్పులో భాగంగా ఇండ్లు కోల్పోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని, అదేవిధంగా నీరు లేక పొలాలు ఎండిపోతున్న రైతులకు కాలువల ద్వారా నీటిని అందించాలని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని అదే విధంగా గ్రామాలలో మురికి కాలువలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే లేని గ్రామాలలో మురికి కాలువలను సీసీ రోడ్లను నిర్మించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ గాని రైతులకు వెంటనే పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు భీమాగాని గణేష్, అకిటి లింగయ్య, పోకల శశిధర్, గండమల్ల యాదగిరి,బోల్లెద్దు నాగయ్య, ఊరుకొండ శ్రీనివాస్ రెడ్డి,కుసుమ సంజివరెడ్డి, సతీష్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
www.vaarthavedhikasurya.com
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## అనాధాశ్రమంలో ఉచిత వైద్య శిబిరం, మందులు పంపిణీ

**చౌటుప్పల్, మార్చి 12(వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ పట్టణం లోని అమ్మానాన్న అనాధ ఆశ్రమంలో బౌంటీఎస్ ఎకో లైట్ కంపెనీ ఆధ్వర్యంలో బుధవారం సర్వేజనా ఫౌండేషన్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న అనాధలు అందరికీ ఎముకల వైద్య నిపుణులు, రక్త పరీక్షలు, ఎక్స్ రే తదితర వైద్య పరీక్షలు నిర్వహించి అవసర మైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎకో లైట్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ బొబ్బ వెంకట నాగార్జున, బి రామకృష్ణ, సిహెచ్ నరేష్, సర్వేజనా ఫౌండేషన్ సీఈవో ప్రవీణ్, ఆశ్రమ నిర్వాహకుడు గట్టు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో చలివేంద్రం ప్రారంభం

**చౌటుప్పల్, మార్చి 12(వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ స్వర్గీయ తాటి రామచంద్రం జ్ఞాపకార్థం రామచంద్రం సేవా సమితి అధ్యక్షుడు తాటి వెంకటేశం సహకారంతో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికుల దాహార్తిని తీర్చడం కోసం బుధవారం నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రంను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ముందుగా తాటి




రామచంద్రం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో తాటి రామచంద్రం సేవాసమితి ప్రధాన కార్యదర్శి చెరుకు లింగస్వామి గౌడ్, నాయకులు తిరుపతి రవీందర్, పాశం సంజయ్ బాబు, ఆకుల ఇంద్రసేనారెడ్డి, మొగుదాల రమేష్ గౌడ్, బొడిగే బాలకృష్ణ, సామకూర రాజయ్య, యాదయ్య, పస్తం గంగారాములు, కళ్లెం దయాకర్ రెడ్డి, జానీ బాబు, యేసు, చాంద్ పాషా, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య

**చౌటుప్పల్, మార్చి 12(వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి గ్రామానికి చెందిన రైతు అంతటి జగన్ (45) ఆర్థిక ఇబ్బందుల కారణంగా క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లుగా చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ తెలిపారు. ఇన్స్పెక్టర్ కథనం ప్రకారం మృతుని భార్య అంతటి పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తన భర్త జగన్ అప్పులు చేసి వ్యవసాయం చేయడంతో నష్టాలు రావడం, బోర్‌వెల్ తవ్వకం విఫలమైన కారణంగా మేము కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటు న్నామని, తన భర్త దీని గురించి నిరంతరం ఆందోళన చెందేవాడని ఈనెల రెండవ తేదీన



మధ్యాహ్నం తన భర్త జగన్ తంగడిపల్లిలోని పొలాలకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్లి తమ బంధువులు చౌటుప్పల్ రవీందర్, రాజకుమారి, సుర్వి విజయ లకు జగన్ ఫోన్ చేసి ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నానని, పొలాల దగ్గర హమ్లా – 500ఎంఎల్ పురుగుమందు తాగినట్లుగా చెప్పాడని వారు వెంటనే పొలానికి వెళ్లి తన భర్త పరిస్థితి విషమంగా ఉందని కనుగొన్నారు. వెంటనే అతన్ని ప్రథమ చికిత్స కోసం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి, తరువాత మెరుగైన చికిత్స కోసం కామినేని ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుండి అతన్ని మలక్‌పేటలోని యశోద ఆసుపత్రికి, చివరకు ఈనెల 10న మేము అతన్ని పంజాగుట్టలోని నిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లామని, అతను అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 12న మరణించాడని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ తెలిపారు. తన భర్త జగన్ ఆర్థిక ఇబ్బందుల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి మరణించాడని తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మృతుని భార్య పద్మ కోరారు.

## అభయాంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించిన బిజెపి సీనియర్ నాయకులు బండారు ప్రసాద్

**నల్లగొండ జిల్లా బ్యూరో/ వార్త వేదిక సూర్య**
నల్లగొండ పట్టణంలోని 41 వార్డ్ శ్రీనివాస కాలనీలో నీ అభయాంజనేయ స్వామి ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్న బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బండారు ప్రసాద్, మాజీ కౌన్సిలర్ గుర్రం వెంకన్న తో ఆలయానికి విచ్చేసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లోకనబోయిన రమణ ముదిరాజ్, కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, కానుగు కాటమయ్య పబ్బతి యాదయ్య, తోగిటి వెంకన్న చారి, మంగలి పల్లి కిషన్, జలంధరాచారి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికలు - ఓటరు చైతన్యంపై ప్రజా చైతన్య కళాయాత్ర

**చౌటుప్పల్, మార్చి 12(వార్తా వేదిక సూర్య):**
స్థానిక ఎన్నికలు – ఓటరు చైతన్యంపై ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య కళాయాత్ర బుధవారం చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామానికి చేరుకోగా స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి మాట్లాడుతూ
స్థానిక ఎన్నికలో ప్రజాసమస్యలపై పోరాడే అభ్యర్థులను గెలిపించాలన్నారు. గ్రామ అభివృద్ధిని సాధించాలి అవకాశవాదులను, స్వార్థపరులను ఓడిద్దామని తెలిపారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ప్రజల బాధలు, గాథలను కళారూపాలతో ప్రదర్శిస్తూ, ప్రజలను చైతన్యం చేస్తున్నామన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించే పాలకవర్గాలకు పాటనే పోరాట ఆయుధంగా మలచి ముందుకు పోతుందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ విప్లవ పోరాటం నుండి



నేటి సామాజిక అంశాలపై పోరాటాల వరకు తెలుగు నేలపై ప్రజానాట్యమండలి పాత్ర అద్వితమైనదన్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రజలు నిస్వార్థంగా నిజాయితీగా ప్రజలకు సేవ చేసే నాయకులను ఎన్నుకోవాలన్నారు. ఓటర్లను కొనుగోలు చేసి మద్యంతో గ్రామాల్లో ఏరులై పాలించి గెలిచి గెద్దెనక్కి మనల్ని దోచుకునేందుకు పాలకులు కొందరు చూస్తున్నారన్నారు. గ్రామీణ ప్రజలను చైతన్యం చేసేందుకు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా 17 మండలాల్లో ఈ యాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు చీరిక సంజీవరెడ్డి, బోయ యాదయ్య, రోడ్డ సోని, రత్నం శ్రీకాంత్, నేరడి మహేష్, నందగిరి వెంకటేష్. అంతటి అశోక్. బోయ బాల నరసింహ. చీర్క అలివేలు. రొడ్డ యాదయ్య. బోయ మధు. ఎస్.కె మదర్. ప్రజానాట్యమండలి ప్రతినిధులు గంటెపాక శివకుమార్, ఈర్లపెల్లి ముత్యాలు, దేశపాక రవి, కొలుపుల వివేకానంద, గంటెపాక శ్రీకృష్ణ, తుర్కపల్లి నరేష్ పాల్గొన్నారు.

### ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం చేసేవరకు గ్రూపు-1,గ్రూపు-2,గ్రూపు-3లతో పాటు

# అన్ని రకాల ఉద్యోగా పరీక్ష ఫలితాలను నిలుపుదల చేయాలి

**నల్ల శ్రీకాంత్ జాం- భవ్**

**దేవరకొండ మార్చి 12(వార్త వేదిక సూర్య):** ఎమ్మార్పీఎస్ అధినేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు దేవరకొండ నియోజక వర్గంలోని ఎంఎస్ఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో దేవరకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో రిలే దీక్ష నిర్వహించడం జరిగింది, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ మాట్లాడుతూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ గత సంవత్సరం ఆగస్టు 01న సుప్రీంకోర్టు వర్గీకరణ రాష్ట్రాలు చేసుకునే అవకాశం ఉందని చెంపిన వెంటనే నిండు అసెంబ్లీ



సాక్షిగా మాట్లాడిన రేవంత్ రెడ్డి వర్గీకరణ అమలు చేయకుండా మాదిగలను మోసం చేస్తున్నాడు. డా. జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ లో లోపాలను సవరణ చేసి ఈ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు ముప్పై రెండు లక్షలకుపై ఉన్న మాదిగలకు రావాల్సింది 11./. శాంతం కానీ 9./.నిర్ణయంచి మాదిగలను తక్కువ జనాభా చూపెడుతూ మాకు రావాల్సిన వాటాను మాల కులాన్నికి దొచిపెడుతుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వంఎస్సీ వర్గీకరణ చట్టం అమలు చేయక ముందే గ్రూపు1, గ్రూపు2,గ్రూపు3లతో పాటు ఇతర అన్ని ఉద్యోగ పరీక్ష ఫలితాలను విడుదల చేస్తున్న ప్రభుత్వం వాటిని వెంటనే వాయిదా వేయాలి లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తాం.. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ దేవరకొండ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి పల్లె అనిల్ మాదిగ, మండల అధ్యక్షుడు రోహిత్, సంతోష్, చక్రి, శివకుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా హక్కుల సారధి ఐద్వా పోరాటాలతోనే సాధికారత సాధ్యం

**పాలడుగు ప్రభావతి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి**

**ఐద్వా ఆవిర్భవా దినోత్సవంసందర్బంగా నల్గొండ లో ఐద్వా జెండావిష్కరణ.**

**నల్లగొండ టౌన్, మార్చి 12 (వార్తా వేదిక సూర్య):**
మహిళా హక్కుళా సారధి ఐద్వా నిర్వహిస్తున్న పోరాటాలతోనే మహిళా సాధికారత సాధ్యమని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి తెలిపారు.

ఐద్వా ఆవిర్భవా దినోత్సవం సందర్భంగా నల్గొండ దొడ్డి కొమురయ్య భవనం వద్ద ఐద్వా జెండాను ప్రభావతి ఎగురావేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1981 లో సెప్టెంబర్ 12న ఐద్వా ఏర్పడిందని ఇది భారతదేశంలోని ప్రగతిశీల మహిళా ఉద్యమంలో ఒక ప్రముఖ సంస్థగా అవతరించిందని తెలియజేశారు.

ఐద్వా ప్రధానంగా మహిళల హక్కులను, లింగ సమానత్వాన్ని, సామాజిక న్యాయాన్ని, నిర్ధారిత కూలీ హక్కులను, విద్యా మరియు ఆరోగ్య హక్కులను రక్షించడానికి పని చేస్తుందని అన్నారు. ముఖ్యంగా




మహిళలపై హింసకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న దని తెలిపారు. ఆర్థిక స్వావలంబన కోసం మహిళల సంఘటిత ఉద్యమాలు నిర్వహించే ఏకైక సంఘం ఐద్వా అన్నారు. లింగ వివక్షను వ్యతిరేకించడం,కూలీ, వ్యవసాయ కార్మిక మహిళల హక్కుల కోసం పోరాటంనిర్వహించడం గృహ హింస నిరోధక చట్టాల అమలు కోసం కృషి చేసిందని అన్నారు. ఐద్వా దేశవ్యాప్తంగా లక్షలాది మంది మహిళలను తన ఆశయాలకు అనుసంధానించిదని, ఇది మహిళల సామాజిక, రాజకీయ మరియు ఆర్థిక పురోగతికి అంకితమై పని చేస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు వలన పేదరికం, దరిద్రం, నిరుద్యోగం పెరిగి పోయిందన్నారు. మోడీ పాలనలో మహిళాల పైన దాడులు పెరిగి పోయాయాని, మణిపూర్ మహిళలను చిత్రవదలకు గురించేసిన నిందితులను కాపాడటమంటే మహిళా వ్యతిరేక ప్రభుత్వమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. స్త్రీలుతమకు తామే సంగతితం కావాలని, ప్రజాసంఘాలతో, కార్మిక, రైతు, యువత, విద్యార్థుల తో కలిసి మెలిసి పనిచేస్తూ ప్రజల హక్కులా సాధనకోసం ఉద్యమాలు నిర్మిస్తమాను తెలిపార. ఈ కార్యక్రమం లో ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి, పట్టణ జిల్లా కమిటీ సభ్యులు ఉమా, ఐలమ్మ ట్రస్ట్ కన్వీనర్ మేకల వరుణ సభ్యులు బోల్లేపల్లి మంజుల తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలు ఎండిపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

**బిజెపి జిల్లా అధ్యక్షులు డా.నాగం వర్షిత్ రెడ్డి**

**నల్గొండ జిల్లా బ్యూరో, మార్చి 12.(వార్త వేదిక సూర్య):**
పంట పొలాలు ఎండిపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం . వర్షిత్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం నల్గొండ మండలం పరిధిలోని రాములబండ, రంగారెడ్డి నగర్ గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను, నల్లగొండ జిల్లా బిజెపి బృందం పరిశీలించి, రైతుల పక్షాన ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి కట్టుబడి ఉంటామని రైతు కుటుంబాలకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో

సాగునీటి సరఫరా నిలిచిపోయిందని కాలువల్లో నీరు లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు అన్నారు. మౌలిక సదుపాయాల లోపం వలన చెరువులు, రిజర్వాయర్లు ,పూర్తిగా దెబ్బతిన్న ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ప్రభుత్వ పథకాల ఆచరణలో ఫెయిల్ అయిందని, రైతుల సంక్షేమం కోసం ప్రకటించడం పథకాలు చేతులు కాల్చేలా మారాయి అన్నారు. పరిహారం లేకపోవడం ,నష్టపోయిన రైతులకు ఎటువంటి భరోసా ఇవ్వకుండా ప్రభుత్వం మౌనం ఊహిస్తుందన్నారు. ప్రభుత్వం కాలువల ద్వారా నీటి

విడుదలను వెంటనే చేపట్టాలని, ఎండిపోయిన పంటలను



తక్షణమే సర్వే చేసి ప్రభుత్వం సహాయం అందించాలని,

చెరువుల పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని కష్టాల్లో ఉన్న రైతులకు రుణమాఫీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో

జాతీయ కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి , బిజెపి రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్ , జిల్లా జనరల్ సెక్రెటరీ పొత్తపాక లింగస్వామి , మండల అధ్యక్షులు అనిల్ , జిల్లా కోశాధికారి పకీరు మోహన్ రెడ్డి , యువ మోర్చ నాయకులు పెన్నింటి నరేందర్ రెడ్డి , తదితరులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## మార్కెట్లో రైతులు ఎదుర్కొనే ప్రతి సమస్యను పరిష్కరిస్తాం

**సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి**

**నల్లగొండ జిల్లా బ్యూరో (వార్త వేదిక సూర్య):**
సూర్యాపేట మార్కెట్ వ్యవసాయ మార్కెట్ లో రైతులు ఎదుర్కొని సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తారని సూర్యాపేట వ్యవ సాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా బుధవారం పదవి బాధ్యతలు వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, డైరెక్టర్ల తో పాటు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం అని వివరించారు.రైతులందరికీ అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేస్తామని హామి ఇచ్చారు.త్వరలో సూర్యాపేట మార్కెట్లో అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తామని వివరించారు.
అలాగే మార్కెట్లో పెద్ద ఎత్తున అభినందన సభ కూడా నిర్వహిస్తాం అని చెప్పారు. సీనియర్ నాయకులు అనుభవం కలిగిన వారితోనే మార్కెట్ పాలకవర్గం ఏర్పడిందని స్పష్టం చేశారు. మార్కెట్ పాలకవర్గ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, ఎంపీ రఘువీర్ రెడ్డిలతో పాటు పెద్దలు కుందూరు జానారెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. తన 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఏనాడు ఏ పదవి ఆశించలేదని, అయితే తొలిసారిగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా అవకాశం కల్పించిన మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధికారికంగా ఎన్ని సంవత్సరాలకు ఒక పదవిని చేపట్టడం జరిగిందని సహకార అందించిన అందరికి కూడా రుణపడి ఉంటానన్నారు.దఈ సందర్భంగా పెద్ద ఎత్తున మార్కెట్‌కు కాంగ్రెస్ నాయ కులు కార్యకర్తలు తరలివచ్చి పూలమాలలు, శాలువాలు, గజ మాలతో మార్కెట్ చైర్మన్ వేనారెడ్డి తో పాటు వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ డైరెక్టర్లను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చకిలం రాజేశ్వరరావు, అంజద్ అలీ, బైరు శైలేందర్, రుద్రంగి రవి, ఆయుబ్ ఖాన్, డి ఆర్, చెంచల నిఖిల్ నాయుడు, రాంబాబు, బ్రహ్మాచారి, టిల్లు, రహీం తదితరులు పాల్గొన్నారు.



## స్నేహితుని కుటుంబానికి అండగా..

**మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం**

**నల్లగొండ టౌన్, మార్చి 12 (వార్తా వేదిక సూర్య):**
తమతో కలిసి నల్లగొండ డైట్ స్కూల్‌లో (2004-2005) ఎస్ ఎస్ సి బ్యాచ్ విద్యార్థులు 55000/- రూపాయలు ఆర్థిక సాయం బుదవారం అందజేసారు. ఇటీవలే ప్రమాదవశాత్తు కొత్త అశోక్ కుమార్ (39) మరణించారు. అతని భార్య కోత్త స్వప్న పిల్లలు రేణు శ్రీ , సౌమ్య శ్రీల పేరును 55000/-పోస్టల్ డిజిటల్ చేసి భవిష్యత్తుకు ఉపయోగించుకోవాలని సూచించారు. తమ ఆత్మీయ స్నేహితునికి ఘన నివాళులు అర్పించారు. భవిష్యత్తులో ఏమైనా ఆర్థిక ఇబ్బందులు ఉంటే తమకు తెలియపరచాలని భరోసా కల్పించారు. స్నేహితుని కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలచి అందరికీ ఆదర్శప్రాయాలుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో బోగరి రాంబాబు , దుబ్బ రవి , అశోక్. మహేష్ జాకటి వెంకన్న , మధు, శివ, నరేష్ తిరుమల్ ,ప్రేమలత, వనజ, ధనలక్ష్మి, పాల్గొన్నారు.

## మొల్లమాంబ గారి జయంతి వేడుకను జయప్రదం చేయండి

**కుమ్మర శాలివాహన సంఘం మండల కన్వీనర్ ఏరుకొండ రాము**

**దేవరకొండ మార్చి 12, (వార్త వేదిక సూర్య):**
తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ గారి జయంతి వేడుకను జయప్రదం చేయాలని కుమ్మరి శాలివాహన సంఘం కొండమల్లేపల్లి మండల కన్వీనర్ ఏరుకొండ రాము అన్నారు. గురువారం ఉదయం 10 గంటలకు కొండమల్లే పల్లి చౌరస్తాలో రామాయణాన్ని తెలుగులో రచించిన తొలి తెలుగు కవయిత్రి తెలుగు ప్రజల అభిమానకవి అయిన మొల్లమాంబ జయంతి వేడుకను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని కుమ్మర శాలివాహన సంఘం నాయకులు, కార్యకర్తల తో పాటు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. 16వ శతాబ్ద కాలంలో మహిళలకు ప్రాధాన్యత లేని రోజులలో తెలుగులో రామాయణాన్ని రచించారన్నారు. అగ్రవర్ణాల పాలనలో అణగారిపోతున్న ప్రజలకు తోడుగా నిలిచి అన్యాయాన్ని ఎదిరించిన మొల్ల గారి జయంతి వేడుకల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆయన సూచించారు.





## మోడ్రన్ అవతార్‌లో కళ్యాణ్‌రామ్

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్. ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌తో గ్రేట్ ఇంపాక్ట్ ని క్రియేట్ చేసిన ఈ మూవీ ప్రీ-టీజర్‌ను మార్చి14న విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు.

ఈ పోస్టర్‌లో కళ్యాణ్ రామ్ మోడరన్ అవతార్‌లో కనిపించారు. ఫ్రెంచ్ గడ్డం, షేడ్స్‌తో, భారీ మైనింగ్ ల్యాండ్‌స్కేప్ లో డైనమిక్‌గా వాక్ చేస్తూ రావడం అదిరిపోయింది. ఈ ప్రీ-టీజర్‌లో అఫీషియల్ టీజర్ విడుదల తేదీని కూడా రివిల్ చేస్తోంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ రామ్ ప్రసాద్ అద్భుతమైన విజువల్స్ అందించగా, అజనీష్ లోక్‌నాథ్ సంగీతం సమకూర్చారు. ఎడిటింగ్ తమ్మిరాజు, స్క్రీన్‌ప్లే శ్రీకాంత్ విస్సా అందించారు.

## చుక్క రక్తం లేకుండా కమర్షియల్ సినిమా తీశా : రామ్ జగదీష్

నాని వాల్ పోస్టర్ సినిమా ప్రెజెంట్ చేస్తున్న మూవీ 'కోర్ట్' - స్టేట్ వర్సెస్ ఎ నోబడీ' ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ అలానే ప్రేమలో పాట కూడా ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ప్రశంసలు అందుకున్నాయి. ఈ చిత్రం మార్చి 14న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో దర్శకుడు రామ్ జగదీష్ సినిమా విశేషాలు విలేకరుల సమావేశంలో పంచుకున్నారు.

### జగదీష్ ఈ కథ చేయడానికి మీకు స్ఫూర్తి?

ఈ కథ ఫోక్సో యాక్ట్ నేపథ్యంలో ఉంటుంది. నిజజీవితంలో ఇలాంటి ఒక కేసుని నేను పరిశీలించాను. ఆ కేసు గురించి తెలుసుకున్నప్పుడు నిజంగా ఇలా కూడా ఉంటుందా అని సందేహంగా అనిపించింది. ఇలాంటి కేసులు ఇంకా చాలా ఉన్నాయని తెలిసింది. ఆ కేసులు అన్నిటి మీద కూడా రీసెర్చ్ చేశాను. ఏపీ తెలంగాణలో వందల కేసులు ఉన్నాయి. ఇవన్నీ స్క్రీన్ మీద అడ్రస్ చేస్తే బాగుంటుంది కదా అనిపించింది. ఈ కథ కోసం చాలా కేసు ఫైల్స్ చదివాను. అన్ని కేస్ ఫైల్స్ లో ఉన్న మెటీరియల్ తో ఒక మంచి కథ చెప్పొచ్చు కదా అనిపించింది. అవన్నీ ఒక కథగా చేసి స్క్రీన్ పై చూపించడం జరిగింది.

### నానికి కథ చెప్పడం ఎలా అనిపించింది?

నానికి కథ చెప్పడం వెరీ హ్యాపీ మూమెంట్. ఆయనకి కథ చెప్పడానికి దాదాపు 8 నెలలు వెయిట్ చేశాను. ఫైనల్ గా ఆయన కథ వినే మూమెంట్ వచ్చింది. ఆయన కథ విన్న విధానం చూసి నాకు చాలా ఆనందంగా అనిపించింది. దాదాపు రెండున్నర గంటల కథని సింగిల్ సిటింగ్ లో విన్నారు. కథ మొత్తం విని నిల్చుని షేక్ హ్యాండ్ ఇచ్చి 'వెల్కమ్ టు వాల్ పోస్టర్ సినిమా' అన్నారు. అది నా జీవితంలో హై మూమెంట్. అది నిజంగా గ్రేట్ ఎక్స్‌పీరియన్స్.

### చాలా కోర్ట్ రూమ్ డ్రామాలు వచ్చాయి కదా ఈ సినిమా ఎంత ప్రత్యేకంగా ఉండబోతుంది?

చాలా కోర్ట్ రూమ్ డ్రామాలు చూసాం. కానీ ఒక లవ్ స్టోరీ ని కోర్ట్ రూమ్ డ్రామాగా ఎప్పుడు చూడలేదని భావిస్తున్నాను. ఇందులో లవ్ స్టోరీ, కోర్ట్ రూమ్ డ్రామా చాలా ప్రత్యేకంగా ఉంటాయి.

### ఫోక్సో చట్టం ఈ కథలో ఏమేరకు ఉంటుంది?

ఫోక్సో చాలా ముఖ్యమైన యాక్ట్. నిజానికి ఆ చట్టం గురించి బయట ప్రపంచానికి చాలా తక్కువ తెలుసు. దాని గురించి కొంచెం డీటెయిల్ గా చెప్తే బాగుంటుందని అనిపించింది. అది ఈ సినిమాలో చూస్తారు.

### ప్రియదర్శి క్యారెక్టర్ గురించి?

ఈ సినిమా ఐడియా మొదటగా ప్రియదర్శికే చెప్పాను. ఆయనకి చెప్పిన తర్వాత ఈ సినిమాని నేనే చేస్తాను. ఇంకా ఎవరికీ చెప్పొద్దు అన్నారు. ఆయనకే చెప్పాను. ఆయనతోనే చేశాను. ప్రియదర్శితో నాకు చాలా క్లోజ్ అసోషియేషన్. చాలా ఫ్రెండ్లీ గా వుంటాం. తనతో



అన్నీ షేర్ చేసుకోగలను.

### శివాజీ క్యారెక్టర్ గురించి?

శివాజీ మంగపతి క్యారెక్టర్ లో కనిపిస్తారు. ప్రతి ఫ్యామిలీలో అలాంటి ఒక క్యారెక్టర్ ఉంటుంది. ఇలాంటి ఒక సంఘటన జరిగినప్పుడు ప్రతి ఒక్కరు మంగపతి అవుతారు. రియల్ లైఫ్ క్యారెక్టర్ లా ఉంటుంది. ఇది కమర్షియల్ సినిమానే. సినిమా చూసి ఒకతను చుక్క రక్తం లేకుండా కమర్షియల్ సినిమా చూపించావ్ అన్నారు. ఆ మాట నాకు చాలా నచ్చింది. ఇది కమర్షియల్ సినిమానే. సినిమా చూసి ఒకతను చుక్క రక్తం లేకుండా కమర్షియల్ సినిమా చూపించావ్ అన్నారు. ఆ మాట నాకు చాలా నచ్చింది.

## క్లీన్ కమర్షియల్ మూవీ 'డిల్‌రూబా'

### - హీరో కిరణ్ అబ్బవరం

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా". ఈ సినిమాలో రుక్సర్ ధిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది. "దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం



వహిస్తున్నారు. "దిల్ రూబా" సినిమా ఈనెల 14న హోలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ - నా ప్రతి సినిమాకు ప్రొడక్షన్ డిజైనర్ సుధీర్, డీవోపీ డేనియల్ విశ్వాస్ తప్పకుండా ఉంటారు. వీళ్లు ఉంటే నాకు చాలా ధైర్యంగా ఉంటుంది. "దిల్ రూబా"కు సామ్ సీఎస్ ఇచ్చిన మ్యూజిక్ అద్భుతంగా వచ్చింది. ఆయన మ్యూజిక్ కోసమైనా మీరు "దిల్ రూబా" చూడాలి. మా మూవీతో సారెగమా వారు అసోసియేట్ కావడం సంతోషంగా ఉంది. నేను ఇండస్ట్రీలోకి వచ్చి ఐదేళ్లవుతోంది. పది సినిమాలు చేశాను. కిరణ్ కష్టపడుతున్నాడు అని మీరంతా నా సినిమాల పట్ల ఆదరణ చూపిస్తున్నారు. ఇదే ప్రేమను కాపాడుకుంటూ ఇకపైనా సినిమాలు చేస్తా. నా మొదటి సినిమా రిలీజ్ కాకముందే పది మంది కిరణ్ అన్న అభిమానులం అని నా వెంట ఉండేవారు. ఇప్పుడా పది మంది వందలు, వేలు అయ్యారు. నా ఫ్యాన్స్ గురించి మాట్లాడాలంటే ఎమోషన్ అవుతాను.

మీ అభిమానం కాపాడుకుంటూ గర్వపడేలా సినిమాలు చేస్తానని చెబుతున్నా. సినిమా ఇండస్ట్రీలోకి హోప్ తో వచ్చే ఎంతోమంది ఇక్కడి కష్టాలు పడలేక తిరిగి వెళ్లిపోవడం చూశా. కానీ మీరు ధైర్యంగా ఉండండి తప్పకుండా మీరూ నాలాగ సంతోషంగా ఉండే రోజు వస్తుంది. నేను ఇంకా సక్సెస్ అయితే ఏటా వందమంది ఔత్సాహికులకు సాయం చేయాలనుకుంటున్నా. నా ప్రతి సినిమాలో 40 నుంచి 50 మంది కొత్త వాళ్లకు అవకాశాలు కల్పిస్తున్నా. ఇకపైనా ఆ ప్రయత్నం కొనసాగిస్తా. మొదట్లో "దిల్ రూబా"ను ఎలా రిసీవ్ చేసుకుంటారో అని భయపడిన మాట నిజం. అయితే ఇప్పుడు మా టీమ్ అంతా చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాం. ఈ నెల 14న కాదు 13 సాయంత్రమే "దిల్ రూబా" ప్రీమియర్స్ తో మా సక్సెస్ జర్నీ స్టార్ట్ కాబోతోంది. హోలీ పండుగను మా మూవీతో కలిసి థియేటర్స్‌లో సెలబ్రేట్ చేసుకోండి. ఇంత క్లీన్ గా కమర్షియల్ సినిమా తీయగలరా అని దిల్ రూబా చూశాక మీరే అంటారు. ఇది న్యూ ఏజ్ కమర్షియల్ సినిమా. సినిమా ఎంత పెద్ద సక్సెస్ అనేది ఇప్పుడే చెప్పలేను కానీ మీ టైమ్ ను వృథా చేయను, మీకు ఎంటర్ టైన్ మెంట్ గ్యారెంటీ అని మాత్రం ఇవ్వగలను. అన్నారు.



## శ్రీలీల ఇది నిజమేనా?

ఏ ఇండసట్రీలోనైనా సరే ఓ అమ్మాయి.. అబ్బాయి కలిసున్నట్టైతే ముందు డేటింగ్ అంటూ పుకార్లు షికార్లు చేస్తాయి. అదే విధంగా శ్రీలీల బాలీవుడ్ హీరో కార్తీక్ ఆర్యన్ డేటింగ్‌లో ఉన్నారంటూ వార్తలు వస్తున్నాయి. ఆర్యన్ ఇంట్లో ఇటీవల జరిగిన ఓ పార్టీకి నటి శ్రీలీల హాజరుకావడంతో ఈ పుకారు జోరు కాస్త పెరిగింది. పలు ఫంక్షన్లకు కార్తీక్ ఆర్యన్, శ్రీలీల కలిసి హాజరకావడం ఈ ప్రచారానికి ఊతమిస్తోంది. అయితే, ఇటీవల జరిగిన ఐఫా వేడుకల్లో కార్తీక్ ఆర్యన్ తల్లి మాలా తివారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలీవుడ్ నిర్మాత కరణ్ జోహార్ ఆమెను సరదాగా ఇంటర్వ్యూ చేశారు. కార్తీక్, శ్రీలీల అనుంబంధాన్ని దృష్టిలో పెట్టుకుని 'ఎలాంటి కోడలు రావాలని మీరు కోరుకుంటున్నారు' అని ప్రశ్నించారు. దీనికి మాలా తివారీ స్పందిస్తూ.. ఓ మంచి డాక్టర్ మా ఇంటికి కోడలుగా రావాలని తమ కుటుంబం భావిస్తోందని చెప్పారు. ఈ వ్యాఖ్యలు శ్రీలీలను ఉద్దేశించే చేశారని సినీవర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఓవైపు సినిమాల్లో నటిస్తూనే శ్రీలీల ఎంబీబీఎస్ చదువుతోంది. వైద్య విద్యతో పాటే ఇండస్ట్రీలో కొనసాగుతుండడం సంతోషంగా ఉందని పలు సందర్భాలలో శ్రీలీల చెప్పుకొచ్చారు. తాజాగా కార్తీక్ ఆర్యన్ తల్లి చేసిన వ్యాఖ్యలు వారిద్దరి బంధానికి తమ ఆశీస్సులు ఉన్నాయని చెప్పకనే చెప్పినట్లైంది. కాగా, దక్షిణాదిలో హీరోయిన్‌గా గుర్తింపుతెచ్చుకున్న శ్రీలీల.. అనురాగ్ బసు దర్శకత్వంలో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తోంది. ఈ సినిమాలో కార్తీక్ ఆర్యన్ హీరోగా నటిస్తున్నారు.

## 'కన్నప్ప' నుంచి ప్రేమ పాట

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'పై పాజిటివ్ బజ్ ఏర్పడిన సంగతి తెలిసిందే. శివా శివా శంకర పాట, రీసెంట్‌గా రిలీజ్ చేసిన రెండో టీజర్‌తో సినిమా మీద అంచనాలు మరింతగా పెరిగాయి. ఈ మూవీని ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో మరింతగా ప్రమోషనల్ కార్యక్రమాలను పెంచేశారు. ఈ సందర్భంగా ఓ బ్యూటీఫుల్ లవ్ మెలోడీ సాంగ్‌ను రిలీజ్ చేశారు. విష్ణు మంచు, ప్రీతి ముకుందన్ కనిపించే 'సగమై.. చెరిసగమై' అంటూ సాగే ఈ పాటను తాజాగా విడుదల చేశారు. ఈ పాటను రేవంత్, సాహితి చాగంటి ఆలపించారు. స్టీఫెన్ దేవస్సీ బాణీ హృదయాన్ని హత్తుకునేలా ఉంది. శ్రీమణి సాహిత్యం అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఈ సాంగ్ చిత్రీకరించిన తీరు, ఇక ప్రభు దేవా, బృందా కొరియోగ్రఫీ చేసిన విధానం, విష్ణు మంచు-ప్రీతి ముకుందన్‌ను చూపించిన తీరు, వారిద్దరి మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా ఉంది. శివ భక్తుడైన కన్నప్ప పురాణ కథను వెండితెరపై ఆవిష్కరించబోతోన్నారు. విష్ణు మంచు కన్నప్పగా, అక్షయ్ కుమార్ శివుడిగా, ప్రభాస్ రుద్రుడిగా, కాజల్ పార్వతీ మాతగా ఈ చిత్రంలో కనిపించనున్నారు. మోహన్ బాబు, మోహన్‌లాల్, బ్రహ్మానందం వంటి అద్భుతమైన తారాగణంతో తెరకెక్కిన కన్నప్ప చిత్రం ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**